## రోడ్డుభద్రతపై జిల్లాస్థాయి సమావేశం



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 21, నవంబర్ 2024 | 16 పేజీలు


## తెలంగాణ రాష్ట్రాన్ని పర్యాటక పరంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ లక్ష్యం



2 లో..

లక్నవరంలో మూడవ ఐల్యాండును ప్రారంభించిన మంత్రులు...

లక్నవరం మరొక మాల్దీవులుగా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం....

లక్నవరం సరస్సు అందాల మధ్యన థి కోవ్ ఫ్రేకౌట్స్ వారు కట్టిన కాటేజేస్ అత్యద్భుతం.....

లక్నవరం అందాలను చూడడానికి రెండు కన్నులు సరిపోవు..

గోవిందరావుపేట ప్రభాతవార్త: బుధవారం లక్నవరం సరస్సును సందర్శించిన తెలంగాణ పర్యాటక శాఖ జూపల్లి కృష్ణారావు, ఎంపీ బలరాం నాయక్, తెలంగాణ రాష్ట్ర పర్యటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిలకు మంత్రి సీతక్క ఘనస్వాగతం పలికిఆహ్వానించారు. గోవిందరావుపేట మండల లక్నవరం నందు మూడవ ద్వీప ఐల్యాండు ఫ్రేకౌట్స్ ఆధ్వర్యంలో కట్టిన కాటేజెస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్క , పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి విచ్చేసి నూతన కాటేజీలను ప్రారంభించారు.



## ఫోర్జరిలతో... పోడు పట్టాదారులకి

# కష్టాలు.



పంట రుణాలు ఇవ్వమంటున్న బ్యాంక్ అధికారులు..

దిక్కు తోచని స్థితిలో పోడు రైతులు..

పోరు బాట పడుతామంటున్న ఆదివాసీ సంఘాలు..

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాతవార్త:

కర్ణుడి చావుకి ఎన్నో కారణాలు అనే చందంగా తయారైంది ములుగు జిల్లాలో పోడు రైతుల పరిస్థితి. ములుగు జిల్లాలో కొంతమంది అక్రమార్కులు ఏకంగా కలెక్టర్ సంతకాన్ని, డిఎఫ్ ఓ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ పోడు పట్టాలు చేసి బ్యాంక్ నుండి పంట రుణాలు పొందిన విషయం రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఈ ఘటనతో అసలైన పోడు పట్టాదారులకు సమస్య మొదలైంది. కొంతమంది కేటుగాళ్ల తీరుతో అసలైన పోడు సాగు దారులకు రుణ తిప్పలు తప్పడం లేదు.

2 లో..



2లో...

## రేవంత్ రెడ్డిపై మండిపడ్డ బీఆర్ఎస్

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త: హన్మకొండలో జరిగిన ఇందిర మహిళ శక్తి విజయోత్సవ సభలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించిన తీరు పై బీ అర్ ఎస్ శ్రేణులు తీవ్రంగా మంది పడ్డారు. మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ స్పీకర్ మధుసూదన చారి, మాజీ ఉప ముఖ్య మంత్రి తాటికొండ రాజయ్య, మాజీ విప్ వినయ్ భాస్కర్, ఏం ఎల్ ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు రమణ రెడ్డి, నరేందర్ లు బుదవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

కెసిఆర్ మర్రిచెట్టు లాంటోడు..

తెలంగాణ ప్రజల గుండెల్లో మొలకై మొలకెత్తిండు...

గంజాయి మొక్కవు నీవు..పీకి అవతల పారేస్తాం...

100మంది రేవంత్ రెడ్డిలు కెసిఆర్‌ను ఏమి చేయలేరు....

గెలిచిన చోట మళ్ళీ గెలవవు... రాహుల్ అపాయింట్‌మెంట్ లేక అల్లాడుతున్నవు....



2 లో..

## గిరిజన ద్రోహి కేటీఆర్

మానుకోట రాళ్లకు పనిచేప్పొద్దు

గత పదేండ్లలో గిరిజనులు గుర్తుకురాలేదా

మెడికల్ కాలేజి పేరుతో ప్రభుత్వ భూముల స్వహా

బీఆర్ఎస్‌కు రాజకీయ బిక్ష పెట్టిందే కాంగ్రెస్

మానుకోట విలేఖరుల సమావేశంలో ప్రజాప్రతినిధులు

మహబూబాబాద్,ప్రభాతవార్త: గత పదేండ్ల కాలంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ గిరిజనులలను జైలుకు పంపి ఈరోజు వారిపై కపట ప్రేమ చూపిస్తున్నారని మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌లు హాజరై మాట్లాడారు.

# ఫోర్జరిలతో... పోడు పట్టాదారులకి కష్టాలు...




మొదటిపేజీ తరువాయి

**పంట రుణాలు ఇవ్వమంటున్న బ్యాంక్ అధికారులు..**

లక్షల కోట్ల రూపాయలు అప్పులు గా తీసుకొని ఎగ నామం పెట్టె కార్పొరేట్ కంపెనీలకు ప్రజల సొమ్మును అప్పనంగా అప్పజెప్పే బ్యాంక్ అధికారులు దేశానికీ అన్నం పెట్టె అన్నదాతలకు మాత్రం పంట రుణాలు ఇవ్వడానికి మొహం చాటేస్తున్నారని గిరిజన రైతులు వాపోతున్నారు. రుణం ఇవ్వకుండా ఉండడానికి అనేక కారణాలు వెతికి మరి ఇబ్బంది పెడతారని ఆవేదన చెందతున్నారు. ఏళ్ల తరబడి సాగులో ఉన్న భూములకు పోడు పట్టాలు ఇవ్వడంలో అనేక పోరాటాలు చేయాల్సి వచ్చిందని ఈ సందర్భంగా తెలియజేశారు. పోడు పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారు కొందరైతే, జైళ్ల పాలు అయినవారు వందల మంది ఉన్నారని పోడు భూముల పట్టాల లబ్ధిదారులు అంటున్నారు. తీరా పోడు పట్టాలు వచ్చాక పంట రుణాలు ఇవ్వమని బ్యాంక్ అధికారులు తెగేసి చెప్పడంతో ఆదివాసీ అన్నదాతలు అయోమయంలో పడ్డారు.

**కలెక్టర్ సంతకం ఉంటేనే లోను ఇస్తాం...**

దళారుల దగ్గరకు వెళ్లి అధిక వడ్డీకి అప్పులు తెచ్చి నడ్డి విరగొట్టులేక బ్యాంక్ ద్వారా పంట రుణాలు తీసుకుందామని బ్యాంక్ ల చుట్టూ చెప్పులు అరిగే దాక తిరిగితే చావు కబురు చల్లగా చెప్పినట్టు బ్యాంక్ రుణాలు ఇవ్వాలి అంటే జిల్లా కలెక్టర్ సంతకం అవసరం ఉందని చెప్పడంతో అన్నదాతల గుండెల్లో బండ రాయి పడినంత పనైందని పోడు రైతులు తమ గోడు చెప్పు కుంటున్నారు. పాలకులు చెప్పే మాటలు అధికారులు చెప్పే మాటలు అసలు పొంతనే లేదని అంటున్నారు. ఎవర్ని నమ్మాలో తెలియని విపత్కర పరిస్థితి ఏర్పడిందని పోడు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరికి దళారులే దిక్కయ్యే పరిస్థితి నెలకొన్నదని పోడు భూముల పట్టాలు పొందిన రైతులు అంటున్నారు.

**కలెక్టర్ సార్ మీరే మాకు మార్గం చూపించండి...**

బాహ్య ప్రపంచం తెలియని గిరిపుత్రులకు జిల్లా కేంద్రానికి పలు మార్లు తిరగాలి అంటే చేతిలో చిల్లి గవ్వలేక వెసులుబాటు లేదని పోడు రైతులు గొల్లు మంటున్నారు. కలెక్టర్ స్పందించి బ్యాంక్ అధికారులను ఆదేశిస్తే తమ కష్టాలు తీరుతాయని వేడుకుంటున్నారు. నకిలీ పోడు పట్టా పాసు పుస్తకములు పొందిన లబ్దిదారులను గుర్తించి, వారిని శిక్షించి, అసలైన లబ్దిదారులకు న్యాయం జరిగేలా కలెక్టర్ సార్ మార్గం చూపించాలని రైతులు వేడుకుంటున్నారు.

**పోరుబాట పడతామన్నా ఆదివాసీ సంఘాలు..**

ప్రభుత్వం ఇచ్చిన పోడు పట్టాలను పరిశీలించి రుణాలు ఇవ్వాలని ఆదివాసీ సంఘాలు అంటున్నాయి. అర్హత లేని ఆంధ్రా వలస గిరిజనేతరులకు కోట్ల రూపాయలు పంట రుణాలు ఎలా ఇస్తారని ఆదివాసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. పోడు రైతులకు బ్యాంక్ అధికారులు పంట రుణాలు ఇవ్వకపోతే పోరు బాట పడతామని హెచ్చరిస్తున్నాయి.

**వ్యాపారస్తుల దగ్గర అప్పు చేస్తే వడ్డీలే తీరట్లే...**

**మడకం నాగయ్య, పోడు రైతు.**

షావుకారి దెగ్గర అప్పు తెస్తే ఇచ్చిన అప్పుకి వడ్డీ వేసి, అప్పు ఇచ్చినందుకు పంట మొత్తం తక్కువ రేటుకు అమ్మాలని అంటున్నారు. పంట మొత్తం తక్కువ ధరకు అమ్ముడంతో అసలు వడ్డీ కే సరిపోతాంది. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర మాకు దక్కడం లేదు. నిజమైన పోడు భూముల పట్టా లబ్దిదారులను గుర్తించి కలెక్టర్ సర్ మాకు న్యాయం చేయాలి.



**పోడు పట్టాలను పట్టుకుని తిరగలేక పోతున్నాం... శ్యామల శాంతమ్మ**

పోడు రైతుగవురుమెంట్ చెప్పే మాటలన్నీ నమ్మలేక పోతున్నాం. పోడు పట్టాలకు లోన్లు ఇస్తారు అని ముఖ్యమంత్రి చెప్పిండు. బ్యాంక్ వాళ్ళు ఇవ్వమంటున్నారు. ఎవరి మాటలు నమ్మాలో అర్ధం కావడం లేదు. పోడు భూములకు బ్యాంక్ లోన్లు ఇప్పించాలి. పోడుపట్టాలను పట్టుకుని బ్యాంకుల చుట్టూ తిరగలేకపోతున్నాం. నిజమైన పోడు పట్టాల లబ్దిదారులకు ప్రభుత్వం గుర్తించి రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ సార్ వేడుకుంటున్నాం.



## తెలంగాణ రాష్ట్రాన్ని పర్యాటక పరంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



మొదటిపేజీ తరువాయి

అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రులు కృష్ణారావు మరియు సీతక్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని పర్యాటక పరంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, ఉమ్మడి వరంగల్ జిల్లా లక్నవరం సరస్సు చాలా అందమైన ప్రకృతితో ఆహ్లాదకర వాతావరణంలో ఉంటుందని, పర్యాటకులు కూడా ఈ లక్నవరం సరస్సు అందాలను చూడడానికి రావాలని, కేవలం హైదరాబాద్ పట్టణానికి కూడా 220 కిలోమీటర్ల దూరంలో ఉంటుందని, కావాలని పర్యాటకులు అందరూ ములుగు జిల్లాకు వస్తే చుట్టూ గుట్టల నడుమ, దట్టమైన అరణ్యంతో, ఎటు చూసిన అందమైన పచ్చదనంతో చుట్టూ సరస్సు నీటిని అలుముకుని మూడవ ఐల్యాండు నందు ఫ్రేకోట్స్ వారి కాటేజీస్ కట్టారని, ప్రతి గది చాలా అందంగా, ప్రతి కాటేజీ నందు ఒక స్విమ్మింగ్ పూల్ ఉండి, స్వచ్ఛమైన గాలి, కలుషితం కానీ నీరుతో చూడముచ్చటగా ఉన్న లక్నవరం సరస్సును సందర్శించడానికి,ప్రతి ఒక్కరూ తరలి రావాలని కోరారు. అలాగే ములుగు జిల్లా పర్యాటకంగా చాలా అభివృద్ధి చెందినది అని ముఖ్యంగా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, రామప్ప సరస్సు, కోట గుళ్ళు, పాండవుల గుట్ట, ఆసియా ఖండంలో జరిగే అతి పెద్ద గిరిజన కుంభమేళా సమ్మక్క సారలమ్మ జాతర, మల్లూరు లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం, బోగత జలపాతం, కుంతల జలపాతం, తలాపున గోదావరి నది ఇలా అన్ని అందుబాటులో అన్న ములుగు జిల్లాకు పర్యాటకులు రావాలని, వచ్చి స్వచ్ఛమైన ప్రకృతిలో సేద తీరి, వారి మానసిక వత్తిడి తొలగించుకోవాలని కోరారు. అలాగే పర్యాటకులు కుటుంబంతో సహా వచ్చి లక్నవరం సరస్సును సందర్శించేలా, చిన్న పిల్లలు ఆడుకోవడానికి అనువుగా అన్ని వసతులు, మాల్దీవులను తలపించేలా కాటేజీస్ ఉన్నాయని కాబట్టి అందరూ విచ్చేసి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. లక్నవరం సరస్సు నందు మొత్తం 12 ద్వీపాలు ఉన్నవి, నేటితో మూడు ద్వీపాల్లో ఐల్యాండ్ ఏర్పాటు చేశాం అని, ఇంకా లక్నవరం సరస్సును అభివృద్ధి చేస్తామని, ములుగు జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్, జిల్లా ఎస్పీ శబరీష్, ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు బానోత్ రవిచందర్ ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి,చొప్పదండి వసంత,చాపల ఉమాదేవి, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, లక్నవరం మత్స్యశాఖ చైర్మన్ పులిగుజ్జు వెంకన్న, మండల యూత్ అధ్యక్షుడు చింత క్రాంతి, పాశం మాధవరెడ్డి, జంపాల చంద్రశేఖర్, తుమ్మల శివ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# గిరిజన ద్రోహి కేటీఆర్

**ఎమ్మెల్యే భూక్యా మురళినాయక్:**

గత బిఆర్ఎస్ పాలకులు మహబూబాబాద్ జిల్లాలో మెడికల్ కళాశాల పేరుతో 551సర్వే నెంబర్లో ఉన్న భూములను అన్యాయంగా లాక్కొని వారిని జైలు పాలు చేశారని మండిపడ్డారు. గిరిజన ద్రోహిగా మిగిలిన కేటీఆర్ నేడు మహబూబాబాద్కు ఏ మోహం పెట్టుకొని వస్తున్నావని ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

**-ఎంపి బలరాంనాయక్:**

నేడు గిరిజన ద్రోహిగా బిఆర్ఎస్ పార్టీ నిలిచిందని రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీపై ఆగ్రహంతో ఉన్నారన్నారు. ఖమ్మంలో రైతులను జైలుకు పంపిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. మహబూబ్నగర్లో ఇండస్ట్రియల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసే క్రమంలో అక్కడున్న బిఆర్ఎస్ గుండాలు కలెక్టర్పై దాడికి యత్నించారన్నారు. దాడికి పాల్పడ్డవారిలో ఏడుగురికి అసలు భూములే లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారెంటీలను అమలు చేశామన్నారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టుల పేరుతో ప్రజల ధనాన్ని బిఆర్ఎస్ నాయకులు కాజేశారన్నారు. మానుకోటలో కౌన్సిలర్ రవి హత్యజరిగిన సమయంలో కేటీఆర్ నువ్వు ఎక్కడికి పోయావని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహబూబాబాద్లో మాజీ ఎమ్మెల్యే శంకర్నాయక్ అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన రాజకీయ భిక్షతోనే బిఆర్ఎస్ పార్టీ పదేండ్లు అధికారంలో ఉందన్నారు. గిరిజనులను రెచ్చగొట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

**-ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్:**

లగుచర్ల ఘటనలో అమాయకులైన గిరిజనులను రెచ్చగొట్టి వారిని జైలుపాలు చేసి ఈ రోజు గిరిజనులు అధికంగా ఉన్న మహబూబాబాద్కు ఎలా వస్తున్నారని మండిపడ్డారు. కలిసిమెలిసి ఉన్న ప్రజల్లో కుల చిచ్చుపెట్టి పబ్బం గడుపుకున్నారని అన్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అరాచకాలకు తట్టుకోలేని ప్రజలు గత ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పారన్నారు. కేటీఆర్ మీ డ్రామాలు మహబూబాబాద్లో సాగవని హెచ్చరించారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు గిరిజనుల భూములను లాక్కున్నారని వారు రోడ్డుపాలైయ్యారని అన్నారు. గిరిజన బిడ్డలందరు కేటీఆర్ ధర్నాను అడ్డుకుంటారని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజయ్య, వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీను, కాంగ్రెస్పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్నాయక్, లక్ష్మీనారాయణ, శంతన్ రామరాజు, రాము, ముస్తాఫా, లకావత్ పద్మ, భూక్య లక్ష్మి, బి.విజయ, నాజర్, సత్యమనోరమ, పూజ, ఇసుబ్, బోడ రవినాయక్, ఎస్.కె గఫూర్, లింగాల వీరభద్రం, సీతారాములు, శంకర్నాయక్, చెన్నూరి విజయలక్ష్మి, భూక్య రవి కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-ప్రొటోకాల్ వివాదంతో కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తి:**

మహబూబాబాద్లో జరిగిన విలేఖరుల సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రొటోకాల్ పాటించకపోవడంతో నాయకుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. గత పది సంవత్సరాలు అధికారం లేనప్పుడు కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషిచేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీనియర్లను పక్కన బెట్టి తమకు అనుకూలంగా ఉన్న వారిని వేదికపైకి పిలిచారంటూ సీనియర్ నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మహిళా విభాగం అధ్యక్షురాలిగా సేవలు అందించి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేసిన వారిని కూడా విస్మరించడం బాధాకరమని చర్చించుకుంటున్నారు. సాక్షాత్తు స్థానిక ఎమ్మెల్యే, ఎంపి, ప్రభుత్వ విప్ సమక్షంలో సదరు మహిళా నాయకురాల్లతో పాటు సీనియర్ నాయకులను అవమానపరుచడంతో వారు జీర్ణించుకోలేకపోతున్నారు. సీనియర్ నాయకుడు లేచి ప్రొటోకాల్ పాటించాలని అడుగగా వేదికమీద ఉన్న నాయకుడు బోట్టుపెట్టి చెప్పాలా ఎవరి కుర్చి వారు తెచ్చుకొని కూర్చోవాలని అవమానపరిచారని నాయకులు అసహనంతో రగిలిపోతున్నారు. ఏది ఏమైనా ప్రొటోకాల్ వివాదం జిల్లా కాంగ్రెస్లో చర్చనీయంశమైంది.

# రేవంత్ రెడ్డిపై మండిపడ్డ బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

వారు మాట్లాడుతూ కె సి ఆర్ మర్రి చెట్టు లాంటి వాడు ఆయనను పీకడం 100 రేవంత్ రెడ్డి ల వల్ల కూడా కాదు అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో ఒక మొలకై మొలకెత్తి మర్రి చెట్టు లా వ్యాపించింది అని అన్నారు.నీవొక గంజాయి మొక్క వు నిన్ను పీకి అవతల పారేస్తాం అని అన్నారు.కనీసం రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ దొరకక ఢిల్లి గల్లిళల్లో తెరుగుతున్నావు.ఒక్కసారి గెలిచిన కాడ మళ్ళీ గేలవు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన పనులు నువ్వు చేసినట్టు చెప్పుకోవడం సిగ్గుచేటని, ఎవరి కో పుట్టిన బిడ్డను నీ బిడ్డగా చెప్పడం సిగ్గ చేటని అన్నారు.మొదట నీ పార్టీని దారిలో పెట్టుకో తరువాత ఆలోచించవచ్చు. నువ్వు జిల్లాకు వస్తె నీ ఏం ఎల్ ఏ లు రావడం లేదు అది చూసుకో అని హితవు పలికారు. సమిష్టి బీ ఆర్ ఎస్ శ్రేణులు రేవంత్ రెడ్డి పై విరుచుక పడ్డారు. అబద్దాల మాటలతో గద్దె నెక్కి నోటికి వచ్చినట్లు మాట్లడిచే చూస్తూ ఊరుకోవడం జరగదు అన్నారు.



## సిఐటియులో చేరిన కార్మికులు

మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్20,ప్రభాతవార్త:



సిపిఎం అనుబంధ సంస్థ సిఐటియులోకి కార్మికులు చేరడంతో సిపిఎం జిల్లా పార్టీ కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మిక సమస్యలపై పోరాడుతుండడంతో ఆకర్షితులైన కార్మికులు సిఐటియులో చేరడం జరిగిందన్నారు. స్థానిక వివేకానంద సెంటర్‌లో ట్రాలీ యూనియన్ డ్రైవర్స్, ఓనర్స్ వాడపల్లి భద్రయ్య ఆధ్వర్యంలో సిపిఎం అనుబంధ సంస్థ అయిన సిఐటియులో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, బానోత్ సీతారాంనాయక్, సమ్మెట రాజమౌళి, రావుల రాజు, శ్రీనివాస్‌రెడ్డి, కుమ్మరికుంట్ల నాగన్న, హేమానాయక్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి**

మరిపెడ,నవంబర్20,ప్రభాతవార్త:



మున్సి పాలిటి పరిధిలోని పరిసరాలను పరిశు భ్రంగా ఉంచినట్లైతే సీజనల్ వ్యాదులు దరిచేరవని మరిపెడ మున్సిపల్ కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి అన్నారు. బుధవారం 7వ వార్డు శ్రీరాంవిలాస్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మున్సిపాలిటి సిబ్బందికి సహకరించాలన్నారు. ప్రజలు ఇంట్లో తడిపొడి చెత్తను వేరువేరు డబ్బాలో మాత్రమే వేయాలని వీదుల్లో ఎక్కడపడితే అక్కడ వేస్తే జరిమానా విదించడం జరుగుతుందని హెచ్చరించారు. మున్సిపల్ ప్రజలు ఇంటి, నల్లా, లైసెన్స్ ఫీజులు చెల్లించి మున్సిపాలిటికి సహకారం అందిస్తేనే మున్సిపాలిటి అభివృద్ధి సాద్యమన్నారు. మున్సిపాలిటి అనుమతి లేకుండా నూతన గృహాలు, అక్రమ నల్లాలు ఏర్పాటు చేసుకోవద్దన్నారు. వారి వెంట హెల్త్ ఇన్‌స్పెక్టర్ వీరన్న, సిబ్బంది ఉన్నారు.

## రెడ్యాలలో సంక్షేమ పథకాలపై కళాప్రదర్శన

మహబూబాబాద్,నవంబర్20,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం కావోస్తున్న సందర్భంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాఅంతటా కళాజాత నిర్వహిస్తున్నారు. బుధవారం మండలంలోని రెడ్యాల గ్రామంలోని అంబేద్కర్ సెంటర్‌లో మెరుగు రవీందర్‌గౌడ్ కళాబృందం ప్రభుత్వ పథకాలపై కళాప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్‌ఫొన్ అప్పగించిన పోలీసులు

బయ్యారం,నవంబర్20,ప్రభాతవార్త:



ఇటీవల గంధంపల్లి ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహానికి హాజరైన పోలోజు సృజన అనే మహిళ తన మొబైల్ ఫొన్ పొగొట్టుకున్నారు. ఈ మేరకు బయ్యారం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా పోలీసులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మొబైల్‌ఫొన్‌ను కనుగొని బాధితులకు బుధవారం బయ్యారం ఎస్సై తిరుపతి అందజేశారు. ఈ సందర్భంగా బయ్యారం పోలీసులను పలువురు అభినందిస్తున్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కురవి,నవంబర్20,ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు బుధవారం మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం ఆధ్వర్యంలో మండలంలోని జగ్యతండాకు చెందిన బాధావత్ హచ్యకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.60వేల చెక్కును అందజేశారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, భూక్య బాలునాయక్, కురవి ఆలయ ధర్మకర్త భూక్య శక్రునాయక్ తదితరులు ఉన్నారు.

-అదేవిధంగా మండలంలోని హరిదాస్‌తండా గ్రామపంచాయతీలో లబ్ధిదారునికి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్, ధరావత్ రఘునాయక్, మాలోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర నాయకులు రవినాయక్‌కు పితృవియోగం

కురవి,నవంబర్20,ప్రభాతవార్త:



బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ తండ్రి ఇర్యనాయక్ బుధవారం మరణించారు. విషయం తెలుసు కున్న మహబూబాబాద్ మాజీ ఎంపి మాలోతు కవిత ఇర్యనాయక్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రవినాయక్‌ను ఓదార్చారు. అదేవిధంగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఇర్యనాయక్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రవినాయక్‌ను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట గోవర్ధన్‌రెడ్డి, రమేష్, గణేష్, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఆదర్శ రైతు నూతన డివిజన్ ఎన్నిక

**-అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా వెంకటరెడ్డి,ఇంద్రారెడ్డి**

బయ్యారం,నవంబర్20,ప్రభాతవార్త:



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నిరంతరం పనిచేయడం కోసం గ్రామాల్లో ఆదర్శ రైతుల నియమకాన్ని చేపట్టాలని చర్చ మొదలు కావడంతో అందుకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నియామకం చేపట్టడంతో ఆదర్శరైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో సమావేశం నిర్వహించి రాష్ట్ర నాయకులు గండ్రాతి భాస్కర్ అధ్యక్షతన ఆదర్శరైతు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా ఏనుగు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా రూపురెడ్డి కళావతి, ప్రధాన కార్యదర్శిగా నాయిని ఇంద్రారెడ్డి, సహాయ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, కోశాధికారిగా సర్వం వీరితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

బయ్యారం,నవంబర్20,ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో మంజూరు కాగా మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని గంధంపల్లికి చెందిన ముత్తంచెట్టి స్వరూపకు రూ.21వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సిఎం రేవంత్‌రెడ్డి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సహాయనిధి చెక్కులను మంజూరు చేయడం హర్షిణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సాయికృష్ణ, సురేష్, శ్రీను, రఘుపతి, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పూజలకు సిద్ధమైన అయ్యప్ప మాలధారణ స్వాములు

**-గురుస్వాములు, 12మంది**

**కన్నెస్వాములతో 38మంది మాలధారణ**

గార్ల, నవంబర్20 ప్రభాతవార్త:

హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి శబరిమలై మండల పూజలకు గార్ల మండలం నుండి 38మంది అయ్యప్ప మాలధారణ ధరించి నిష్ట పూజలకు సిద్ధమైనారు. ధర్మశాస్త్ర పీఠం ఆద్వర్యంలో గత 8సంవత్సరాలుగా మణికంఠస్వామి మాలలు ధరించి స్థానిక శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పీఠం ఏర్పాటు చేసుకుంటు 41రోజులు నిష్ట పూజలు నిర్వహిస్తు వస్తున్నారు. ఈసంవత్సరం కూడ శ్రీధర్మశాస్త్ర పీఠం ఆద్వర్యంలో గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్ స్వామి, తోడేటి విజయరాముడు స్వామి, తానం కొండల్‌రెడ్డి స్వామి, వల్లపుదాసు వెంకటేశ్వర్లు స్వామి, తాళ్ళూరి రవీందర్ స్వామి, వీరబత్తిని రాముస్వామి, బాణోత్ రమేష్ స్వామి,ల ఆద్వర్యంలో 12మంది కన్నెస్వాములతో కలిపి 38మంది మహబూబాబాద్ పట్టణంలో అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప మాలధారణ ధరించి శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పీఠాన్ని ఏర్పాటు చేసుకున్నారు. 41రోజులు నిత్యం తెల్లవారు జామునే నిద్రలేవడం ఉదయం, సాయంత్రం చన్నీటి తలస్నానాలు ఆచరించి నిష్టగాపూజలు, ఒక్కపూట బిక్ష చేస్తు అయ్యప్ప శరణుఘోషల జపంతో నిష్టగా వ్యవహరించడమే మాలధారణ ప్రత్యేకగా చెప్పుకుంటారు. స్వాముల బిక్షల కోసం గార్లమండలమే కాక ఆతరులు దాతలు ముందుకు వచ్చి తమ సహాకారాలను అందిస్తు అయ్యప్ప కృపకు ప్రాప్తులు అవుతున్నారు. మండల కేంద్రంలో అయ్యప్పల మాలధారణ స్వాములు అయ్యప్ప పాటలు, నిష్టగా వ్యవహరించే తీరు ప్రజల ఆలోచన విధానంలో 41రోజులు క్రమశిక్షణలో మార్పులు ఉండటం సహజం, మండలంలో ఒక మంచి భక్తి, ఆరాధన భావం అలవాటు పెంపొందడం జరుగుతుంది.

## లగచర్ల దమనకాండకు నిరసన ధర్నాను జయప్రదం చేయండి

గార్ల, నవంబర్20 ప్రభాతవార్త:

లగచర్ల గ్రామంలో అర్థరాత్రి గిరిజన లంబాడిలపై జరిగిన దమనకాండను నిరసిస్తు జరిగే దర్నాను జయద్రం చేయాలని టిఆర్‌ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ బుధవారం ఒకప్రకటనలో పెర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని టిఆర్‌ఎస్ పార్టి కార్యాలయం ఎదుట తలపెట్టిన నిరసన ధర్నా కార్యాక్రమానికి జిల్లా టిఆర్‌ఎస్ పార్టి అహ్వానం మేరకు టిఆర్‌ఎస్ పార్టి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ మహబూబాబాద్ పట్టణానికి రానున్నారని తెలిపారు. లగచర్ల ధమనకాండకు నిరసనగా 21న గురువారం ఉదయం పార్టి కార్యాలయం ఎదుట జరిగే నిరసన ధర్నాకార్యక్రమానికి పార్టి నాయకులు, అనుబంధ సంఘాల నేతలు, రైతుకూలీలు, కార్మికులు, గ్రామశాఖ నాయకులు, మాజి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వరికొయ్యకాలు కాలిస్తే అపార నష్టం

**మండల వ్యవసాయ అధికారిని శ్రీ**

మల్హార్ రావు, ప్రభాతవార్త



రైతులు వరికొయ్యలను కాల్చడం ద్వారా అపార నష్టం వాటిల్లుతుందని భూసారం తీవ్రంగా దెబ్బతినే ఉందని మండల వ్యవసాయ అధికారిని శ్రీజ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో వరి పంట కోత దశలో ఉండడం వలన మిగులు గడ్డిని, కొయ్య కాలును ఎట్టి పరిస్థితుల్లో కాల్చవద్దని ఆమె రైతులకు సూచించారు. మంటల ద్వారా విపరీతమై వేడితో భూమి భూసా రాన్ని కోల్పోవడం జరుగుతుందని ముఖ్యంగా నత్రజని, పాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గి దిగ్గుబడి తగ్గిపోతుందాని భూమికి వీరు పదా ర్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోయి పంటలకు అవసరమైన ఖనిజలవనాలు దెబ్బతింటాయని తెలిపారు.రైతులు కొయ్యకాలు నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుంచి 10శాతం పెరిగే అవకాశం ఉన్నది. దుక్కిదున్నే సమయంలో సింగిల్ సూపర్ పాస్పేట్(ళీళీశ) చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మునిగి పోషకాలుగా మారుతాయి. ఫలితం గా డిఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది. మొక్కలకు 2శాతం నత్రజని (యూరియా) 4శాతం పాస్పరస్ అదనంగా అందిస్తుంది. జింక్, మాంగనీస్, ఇనుము, కాల్షియం లాంటి సూక్ష్మ ధాతువులు పంటకు మేలు చేకూర్చుతాయి. నీటినిల్వ సామర్థం పెరుగుతుందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు అనూష, పృద్వి మరియు రైతులు పాల్గొన్నారు.




# ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను ఆగం చేసిండ్లు

**-ఏడాది కావస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయలే..**

**-పథకాల అమలులో మ్యానీఫెస్టో కమిటి చైర్మన్ విఫలం**

**-కాంగ్రెస్ ప్రజావంచన దినాలలో భాగంగా పలిమేల మండల కేంద్రంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**



పలిమేల(కాటారం), నవంబర్20, ప్రభాతవార్త

సంక్షేమ పథకాలు అమలు చేస్తామంటూ ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, పాలకులవి 420 మాటలేనని మంథని మాజీ ఎమ్మెల్యే పట్టు మధూకర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజావంచన దినోత్సవాల్లో బాగంగా పలిమెల మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆనాడు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామంటూ ఇంటింటికి తిరిగి సంతకాలు పెట్టి మరీ ప్రచారం చేశారని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను ఆగం చేశారని ఆయన అన్నారు. వంద రోజులు పూర్తయిపోయి ఏడాది కావస్తున్నా ఆరు గ్యారెంటీలో ఒక్క మహిళలు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్కటైనా పూర్తిస్థాయిలో అమలు చేశారా అని ఆయన ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అందులో ఏ ఒక్కటి అమలు చేయకుండా విజయోత్సవాలు జరుపుకోవడం ఏంటని ఆయన విమర్శించారు. ప్రజలు నమ్మిఓట్లు వేసి అధికారం అప్పగిస్తే వాళ్లను దగా చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానీఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉన్న మంథని ఎమ్యెల్యే పథకాల అమలులో విఫలం అయ్యారని, ఆనాడు కేవలం అధికారం, పదవుల కోసమే చూశారే తప్ప పేద ప్రజల సంక్షేమంపై ఆలోచన చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం అబద్దాలు అని, గృహజ్యోతి పేరు మీద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అని చెప్పి ప్రజలను మోసం చేశారు అని, మళ్లీ బిల్లులు వస్తున్నాయని, కరెంటు సక్రమంగా ఉండడం లేదని ప్రజలు చెప్పున్నారని అన్నారు. సన్నరకం ధాన్యంకు బోనస్ అంటూ రైతును మభ్యపెడుతున్నారని, ఇప్పటి వరకు రైతురుణమాఫీ వంద శాతం చేయలేదన్నారు. తెలంగాణాలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామంటూ మహారాష్ట్రలో ప్రచారం చేస్తున్నారని, ఇక్కడి తరహాలోనే మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు చూస్తూన్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాలకులు ఇచ్చిన హామీలను మర్చి విజయోతవాలు జరుపుకోవాలని చూస్తున్నారని, అందుకు నిరసనగా కాంగ్రెస్ ప్రజావంచన దినోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను, ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలిమేల మహాదేవపూర్ మండలాల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, లింగంపెల్లి శ్రీనివాసరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గీత, యువజన నాయకులు జక్కు రాకేష్, లంగారి రవీందర్, తిరుపతి, సంతోష్, సూరిబాబు, బాలు, ప్రశాంత్, కిష్టయ్య, సమ్మిరెడ్డి, నారాయణ, భాస్కర్, రామ్మూర్తి సమ్మయ్య, గట్టయ్య, అశోక్, రాజక్క, స్వాతి, భద్రయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ రెడ్డి మాటల్లో వాస్తవం లేదు

**-సువిద్య స్కూల్ కరస్పాండెంట్ కొట్టే శ్రీశైలం**

కాటారం, నవంబర్ 20, ప్రభాతవార్త



కాటారం మాజీ జెడ్పిటిసి చల్ల నారాయణరెడ్డి చేసిన ఆరోపణలో వాస్తవం లేదని మతిభ్రమించి తాను ఏమీ మాట్లాడాలో తెలియక తనపై అనసవరమైన ఆరోపణలు చేస్తున్నడని సువిద్య స్కూల్ కరస్పాండెంట్ కొట్టే శ్రీశైలం ఒక ప్రకటనలో తెలిపారు. గత రెండు రోజుల క్రితం చల్ల నారాయణ రెడ్డి ఒక ప్రైవేట్ యూట్యాబ్ ఛానల్‌లో ఆరోపణలు చేస్తున్నాడని ఆయన అన్నారు. ఎన్నో ఏళ్ళుగా కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉన్న తనపై ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. నీ తప్పుడు ఆరోపణలకు భయపడాల్సిన అవసరం లేదని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. తన ప్రతష్ఠ తన స్కూల్ ప్రతిష్ఠ దిగజార్ విధంగా మట్లాడుతూ తనను ఇబ్బందికి గురి చేస్తూ భయభ్రాంతులను గురిచేసే ఉద్దేశంతో తప్పుడు మాటలు మాట్లాడి, తన ఉనికిని కాపాడుకుంటున్నాడని ఆయన అన్నారు. ఈ విషయంలో తన మాటలు వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పకుంటే కోర్టులో పరువునష్టం దావేవేస్తానని ఆయన హెచ్చరించారు. అంతేగాక నిస్వార్థంగా పనిచేసే శ్రీధర్ బాబు శ్రీను బాబు పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఈ ప్రాంత ప్రజలు ఊరుకోరని తగు విధమైన బుద్ధి చెప్తారని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

## మండల విద్యాధికారిగా అజ్మీర దేవానాయక్ సేవలు ఎనలేనివి

మహాముత్తారం, నవంబర్20,ప్రభాతవార్త

సుదీర్ఘ కాలం పాటు మహాముత్తారం మండల విద్యాశాఖ అధికారిగా పనిచేసి ఇటీవలనే భూపాలపల్లి వెళ్లిన మండల విద్యాధికారి దేవా నాయక్ సేవలు లేనివి అని మండల విద్యాధికారి పాశం సంజీవ రెడ్డి అన్నారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి పాశం సంజీవరెడ్డి అధ్యక్షతన దేవనాయక్ బదిలీ వీడుకోలు సమావేశం జరిగింది. మండలంలోని పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘం నాయకులు విచ్చేసి అజ్మీర దేవా నాయక్‌కి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంరతం జరిగిన సమావేశానికి మండల విద్యాధికారి సంజీవరెడ్డి మాట్లాడుతూ.. అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న గౌరవం మరే వృత్తిలో లేదన్నారు. మండల విద్యాధికారిగా ఎనిమిది సంవత్సరాలు మహాముత్తారం మండలంలో పనిచేస్తూ అందరి ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు పొందిన వ్యక్తి దేవానాయక్ మాత్రమే అన్నారు. మండలంలో విద్యాసామర్థ్యాల పెంపునకు తనదైన శైలిలో కృషి చేసిన ఘనత వారికే దక్కిందన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా బోధనలో రాణించేలా వారిలో ప్రోత్సాహాన్ని అందించిన ఘనత వారికే దక్కుతుందన్నారు. మహాముత్తారం మీనాజీపేట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లావుడ్య ప్రకాష్, సుమలతలు మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలు పాటు మండల విద్యాధికారిగా పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన ఘనత వారిదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు అజ్మీర రవీందర్, తిరుపతి, అనిల్ నాయక్, రఘుపతి రెడ్డి, కామిడిగ సతీష్ రెడ్డి, బుచ్చి రాములు, విజయ్,దీపక్, రాం నాయక్, యంఆర్‌సి సిబ్బంది రోజా, యం.శ్రీనివాస్, సిఆర్‌పిలు బాబు, శ్యామ్ కుమార్,కవిత, బాలాజీ, శ్రీనివాస్, గీత రెడ్డి, చేరి ప్రభాకర్, సుల్తాన్ పాషా, హనుమంతు, సంతోష్ బాబు, శిరీష, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్‌లు పాల్గొన్నారు.



## అఖిల భారత యాదవ మహాసభ ఒడిపిలవంచ గ్రామ కమిటీ ఎన్నిక

కాటారం, నవంబర్20, ప్రభాతవార్త



కాటారం డివిజన్ యాదవ సంఘం అడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో కాటారం మండల ఒడిపిలవంచ గ్రామ యాదవ సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా మొగిలి ఓదన్న యాదవ్, అధ్యక్షుడిగా వేముల రమేష్ యాదవ్, ఉపాధ్యక్షుడుగా మొగిలి రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఎలవేన రాజేందర్ యాదవ్, కోశాధికారిగా వేముల శీను యాదవ్, సహాయ కార్యదర్శిగా ఎలవేన మహేందర్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అడ్ హాక్ కమిటీ సభ్యులు గడ్డం చంద్రయ్య యాదవ్, అబ్బినేని ఐలయ్య యాదవ్, గడవేని దేవేందర్ యాదవ్, తొట్ల శ్రీశైలం యాదవ్‌లు పాల్గొన్నారు.

## మృత కుటుంబానికి పరామర్శ

కాటారం, నవంబర్20, ప్రభాతవార్త



కాటారం మండలంలోని చిదినపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎత్తిరాజి తిరుపతి కుటుంబ సభ్యులను బిజెపి మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పరామర్శిoచారు. మృతుని ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం రూ. 1000ని అందజేశారు. పరామర్శ కార్యక్రమంలో బండం మల్లారెడ్డితో పాటు బిజెపి సీనియర్ నాయకులు బొమ్మన భాస్కర్ రెడ్డి, దుర్గం తిరుపతి, బొంతల రవీందర్, బాసాని సతీష్ తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటి ఏర్పాటు

కాటారం, నవంబర్ 20 , ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరట కమిటీ జిల్లా కన్వీనర్ ముద్దమల్ల భార్గవ్ రావు ఆధ్వర్యంలో మాలమహానాడు నాయకులు కలిసి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక పోరాట సమితి కాటారం మండల కమిటీని బుధావారం ఏర్పాటు చేసుకున్నారు. కాటారం మండల కన్వీనర్‌గా కందుగుల రాజేశ్వర్ రావు, మండల కో-కన్వీనర్లుగా మెంద మల్లేశ్వర్ రావు, బోడ రాజేశ్వర్ రావు, పంతకాని సద్వలి రావు, కన్వీనర్‌గా బోడ బాబు రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో బుర్రి శివరాజ్ రావు, పీక కిరణ్ రావు, నార్ల కిరణ్ రావు, పంతకాని రామారావులు పాల్గొన్నట్లు తెలిపారు. అంతకుముందు మాలల సింహగర్జన డిసెంబర్01న హైదరాబాద్ పేరేడ్ గ్రౌండ్‌లో మధ్యాహ్నం 12 గంటలకు జరుగనున్నట్లు, అందుకు సంబందించిన గోడ ప్రతులను వారు ఆవిష్కరింపజేశారు.

## బిఎస్పి నుండి బిఆర్ఎస్‌లో చేరిక

పలిమెల(కాటారం), నవంబర్ 20 , ప్రభాతవార్త



పలిమెల మండల బిఎస్‌పి పార్టీ మండల అధ్యక్షుడు కలు గూరి వెంకటయ్య మాజీ ఎంఎల్‌ఏ పుట్ట మధూ కర్ సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వెంకటయ్యను బీఆర్ఎస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి సాధరంగా ఆహానించారు. పలిమెల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, యూత్ అధ్యక్షుడు లంగారి రవీందర్, తిరుపతి, రాజబాబు, దుర్గారావు, సూరిబాబు, రాంమూర్తి, నారాయణ, సమ్మిరెడ్డి, పోచముల్ల, బాలు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

*నవంబర్ 19, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఆర్టీసీ లో కార్మిక సంఘాలపై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తూ సిఐటియు హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రీజనల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది. కార్మికుల పై నిర్బంధాన్ని ఆపాలని ఆంక్షలు ఎత్తివేయాలని గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కార్మికులపై వేధింపులను ఆపాలని సిఐటియు జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి ఆర్టీసీ కార్మిక ఉద్యమంపై కార్మికుల నుండి ప్రశ్నే రాకుండా చేయడం ద్వారా ఆర్టీసీని తమ ఇష్టాను రాజ్యంగా నడపడం కోసమే 2019 డిసెంబర్ నెల నుండి ఆర్టీసీ కార్మిక సంఘాలపై కేసీఆర్ ప్రభుత్వం ఆంక్షలు విధించింది ఆ ఆంక్షలు తక్షణమే ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని సామాజిక భద్రతా పథకాలు అయినా పిఎఫ్, ఎస్ ఆర్ బి ఎస్, ఎస్ బి టి ట్రస్టులకు కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో



బోర్డ్ ఆఫ్ ట్రస్టీలను నియమించాలని రమేష్ డిమాండ్ చేశారు ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులను పునరుద్ధరించాలని క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని ప్రజలకు అవసరమైన మేరకు బస్సుల సంఖ్యలను పెంచాలని రమేష్ కోరారు. కార్మిక సంఘాల ఏర్పాటు చేసుకోవడం అనేది పాలకుల బిక్ష కాదు దశాబ్దాలపాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కు, ఈ ట్రేడ్ యూనియన్ ఆక్ట్ 1926 రాజ్యాంగం పైన ప్రమాణం చేసిన పాలకులు, ఆ రాజ్యాంగం కల్పించిన ప్రజాతంత్ర హక్కులను కాలరాయడం యూనియన్ కార్యకళాపాలపై ఆంక్షలు విధించడం కార్మికుల గొంతు నొక్కడం అత్యంత దుర్మార్గమైనదని, ఈ వైఖరితో ఉన్న పాలకులు రాష్ట్ర ప్రజల ప్రజాతంత్ర హక్కులను కూడా హరించే ప్రమాదం ఉందని రమేష్ అన్నారు.

## రేవంత్ రెడ్డి పై మండిపడ్డ బీ ఆర్ ఎస్

*హన్మకొండ బ్యూరో నవంబరు 20. ప్రభాతవార్త..*

హన్మకొండలో జరిగిన ఇందిర మహిళ శక్తి విజయోత్సవ సభలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించిన తీరు పై బీ అర్ ఎస్ శ్రేణులు తీవ్రంగా మంది పడ్డారు. మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ స్పీకర్ మధుసూదన చారి,మాజీ ఉప ముఖ్య మంత్రి తాటికొండ రాజయ్య,మాజీ విప్ వినయ్ భాస్కర్, ఏం ఎల్ ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే లు రమణ రెడ్డి, నరేందర్ లు బుదవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

## బాలల హక్కుల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొ న్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సాయికుమార్

*ప్రభాతవార్త సుబేదారి:*

ఆటో నగర్, వరంగల్ లోని బాలుర పరిశీలక గృహము లో నిర్వహించిన "బాలల హక్కుల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలుర పరిశీలక గృహంలోని బాలురకు ఖోఖో, కబడ్డీ, మ్యూజికల్ చైర్స్ మరియు క్యారమ్స్ తదితర ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ "పిల్లలలోని మెళకువలను, నైపుణ్యాలను వెలికితీసేందుకు నిర్వహించిన వివిధ పోటీ పరీక్షలలో బాలురందరూ మంచి ఉత్సాహంతో, చక్కటి ప్రదర్శన కనబరిచారని అభినందించి, గృహంలోని బాలురందరకు మెమెంటోలు, సర్టిఫికెట్లు మరియు బహుమతులను అందించారు. చదువులలో ఆటలలో పోటీ తత్వాన్ని ప్రదర్శించి, నైపుణ్యాలను కనబరిచి, గెలుపే లక్ష్యంగా సాగిపోవాలని సూచించారు. గెలుపు కొరకు అడ్డదారులు వెతకరాదు అని తెలిపారు. ఇకనైనా చట్టవ్యతిరేకమైన పనులను మానివేసి, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకునేలా వ్యవహరించాలని సూచించారు. తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చేలా నడుచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలుర పరిశీలక గృహంలో ఎటువంటి సహాయ సహకారాలకైననూ బాలురు ఎవరైననూ న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి, తగిన సహాయం పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థకార్యదర్శి శ్రీమతి క్షమాదేశ్ పాండే, వరంగల్ జిల్లా సంక్షేమ అధికారి డి.రాజమణి, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ వసుధ, వరంగల్ డిసిపిఓ రాజు, హోమ్ సూపరింటెండెంట్ వి. శ్రీదేవి, జువైనల్ బోర్డు మెంబర్లు యం.సుభాష్, డా.గోపికా రాణి, హోమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా కవి సమ్మేళనం

*ప్రభాతవార్త సుబేదారి:*




కాళోజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం ఫౌండేషన్ కార్యదర్శి వి. ఆర్. విద్యార్థి అధ్యక్షతన కవి సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల కాలంగా వరంగల్ కవిలోకం ఎదురుచూస్తున్నటువంటి వేదిక కాళోజీ కళాక్షేత్రంను ప్రభుత్వం ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని, ఈ సందర్భంగా కాళోజీ ఫౌండేషన్ తరుపున ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాళోజీ ఫౌండేషన్ సంయుక్త కార్యదర్శి పొట్లపల్లి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ఖిపుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిదిఖి అంటూ జీవితమంతా సమాజం కోసం అంకితం చేసిన మహా వ్యక్తి, శక్తి కాళోజీ అని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ వరంగల్ కవిలోకం ఎదురుచూసిన కల ఆవిష్కృతమైందని కవులు, రచయితలు, కళాకారులు వరంగల్ ను గొప్ప సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రముఖ కవి బిల్ల మహేందర్ ఆహ్వానంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంకు అతిథులుగా ఆచార్య బన్న అయిలయ్య, అనిశెట్టి రజిత, ముహమ్మద్ సిరాజుద్దీన్, సీతాల రాఘవేందర్, డిపీఆర్ఓ భానుప్రకాశ్ లతో పాటు కవులు నెల్లుట్ల రమాదేవి, అంజనీదేవి, చింతల కమల, దేవులపల్లి వాణి, మాధారపు వాణిశ్రీ, అన్వర్ , తాడిచర్ల రవి, కుమార్ , పల్లేరు వీరస్వామి, కార్తీకరాజు, జితెందర్, మహ్మద్ గుల్షన్ , ఉమ, రమాదేవి, వందన, రాజమోహన్ , వకులవాసు, హాజీనూరానీ, శంకర్ నారాయణ, అనిత, విద్యాదేవి, పెద్ది వెంకటయ్య,, మస్నా వెంకటేశ్వర్లు,వి.రవికుమార్ , వలబోజు రాంబ్రహ్మాచారి, బూర భిక్షపతి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎస్ బి ఐ బ్యాంక్ చోరీపై విచారణ చేపట్టిన సిపి అంబటి కిషోర్

*రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 20*



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం లోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఏస్ బిఐ బ్యాంక్ లో మంగళవారం తెల్లవారుజామున చోరీ జరిగిన ఘటనపై బుధవారం వరంగల్ సిపి అంబటి కిషోర్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు పలు విషయాలను మీడియాకు వివరించారు దిశ గారు వివరిస్తూ ఇది ప్రొఫెషనల్ చేసిన పని గ్యాస్ కట్టర్లతో కట్ చేసి దొంగలించినట్లు తెలియజేశారు. బంగారం తాకట్టు పెట్టుకున్న రైతులకైనా వ్యవసాయదాంలకు వ్యాపారులకు గవర్నమెంట్ బంగారం తనకబెట్టిన బాధితులకు సహాయం చేస్తుందని తెలియజేశారు.




## రేవంత్ రెడ్డి ,కిషన్ రెడ్డి లపై చేసిన ఆరోపణలను ఖండిస్తున్నాను

*ప్రభాతవార్త సుబేదారి:*



నిన్న హనుమకొండలో జరిగిన బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పై, కేంద్ర మంత్రి, అధ్యక్షులు శ్రీ కిషన్ రెడ్డి గారి పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి గారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ విలేకరుల సమావేశంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ గంట రవికుమార్ గారు, బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్, మాజీ ఎమ్మెల్యే శ్రీ మార్తినేనీ ధర్మారావు గారు, బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన డా.పి. కాళి ప్రసాద్ గారు, వరంగల్ తూర్పు నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పి. విజయ్ చందర్ రెడ్డి, గుజ్జ సత్యనారయణ రావు, జిల్లా నాయకులు కొలను సంతోష్ రెడ్డి, ఆర్.పి.జయంత్ లాల్, కొండి జితేందర్ రెడ్డి, నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, గురిజాల శ్రీరాం రెడ్డి, సంద్ర మధు, చల్లా జైపాల్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ కు ఘనస్వాగతం

*రాయపర్తి నవంబర్ 20 :*



కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నల్ల అండాలమ్మ శ్రీరాములు ప్రమాణ స్వీకారం మహోత్సవం బుధ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగార ప్రీతమ్ కు , టీపీసీసీ సభ్యుడు దబ్బెట రమేశ్ లకు ఆలేరులో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు స్వాగతం పలికారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ ముందుగా జనగామలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి దేవరుప్పుల మీదుగా కొడకండ్లకు చేరుకొని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ 30వ డివిజన్ కార్పొరేటర్ బొట్ల శ్రీను, గొర్రె మహేందర్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు నందిపాక భాస్కర్, కందికట్ల రాజయ్య, ఎర్ర రాంచందర్, సోమారపు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు పడకల ఇండ్ల పంపిణీ కి మోక్షం ఎప్పుడు

*నవంబర్ 19 ప్రభాతవార్త బాలసముద్రం ,*

ఇప్పటికి రెండు పడకల గదులు పూర్తయి ఐదు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వాటిని పంపిణీ చేయకపోవడం లో ఆంతర్యం ఏమిటని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, కార్యదర్శి డి.తిరుపతి ప్రశ్నించారు. బాలసముద్రంలోని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. గత ప్రభుత్వం పంపిణీ చేయని ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నగరంలో ఉన్న ఇండ్లను ఇప్పటివరకు ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన కాళోజి కళాక్షేత్రం కు కనుచూపు దూరంలో ఉన్న రెండు పడకల ఇండ్ల ప్రారంభం అసలు ప్రస్తావనే లేదని, గతంలో అక్కడ ఉన్న లబ్ధిదారులు నిరాహార దీక్ష చేస్తుంటే త్వరలో ప్రారంభం ఇస్తామని హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి పర్యటనలో ఇచ్చిన హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని అన్నారు. రెండు పడక లైన్లు కాంగ్రెస్ హయాంలోనే పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటికీ ఇన్నిసార్లు ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చిన కనీసం దాని ఊసే ఎత్తడం లేదని అన్నారు. చాలామంది నిరుపేదలు నిలువ నీడ లేక దాని చుట్టుపక్కల గుడిసెలు వేసుకొని పదేళ్ల నుంచి జీవనం కొనసాగిస్తున్నారని,



# రోడ్ల ఏర్పాటుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

**ఏజెన్సీ గ్రామాలకు బ్రిడ్జి నిర్మాణాలతో పాటు రోడ్డు నిర్మాణ పనులు**
**అంగన్‌వాడీలో పిల్లలకు ఐదు రకాల ఫ్రీ స్కూల్ మెటీరియల్ పంపిణీ**
**కల్లు గీత కార్మికులకు కటమయ్య సెప్టి కిట్స్ పంపిణి**
**ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం**
**5 కోట్ల 45 లక్షల నిధులతో రోడ్ల ప్రత్యేక మరమ్మతు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క.**



**ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :** రోడ్ల ఏర్పాటుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టనున్న నూతన రోడ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం వెంకటాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన రోడ్ల ప్రత్యేక మరమ్మతుల పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతొ కలసి శంకుస్థాపన చేశారు. అనంతరం లక్ష్మి దేవిపేట గ్రామము లోని అంగన్వాడీ కేంద్రము లో రాష్ట్రములో మొట్ట మొదటి సారిగా అంగన్వాడీ కేంద్రాల పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలు ఎక రూప దుస్తుల పంపిణీ ప్రారం భించడం లో భాగంగా అంగన్వాడి పిల్లలకి యూనిఫామ్ ఇవ్వడమే కాకుండా ఐదు రకాల ఫ్రీ స్కూల్ మెటీరియల్ పంపిణీ మంత్రి చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ద్వారా రాష్ట్రంలో 12 వేల కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపట్టడానికి నిర్ణయం తీసుకొని నిధులు సైతం కేటాయించడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లను జాతీయ రహదారులకు అనుసంధానం చేయడానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రోడ్డు సౌకర్యం ఏర్పడినప్పుడే వారు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది వసతుల కల్పన అభివృద్ధి చెందుతుందని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో పాటు రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఇప్పటివరకు 20 లక్షల మందికి రైతుల రుణాలు మాఫీ చేసామని, రానున్న రోజులలో రైతు భరోసా అందిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తాము ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తున్నామని అన్నారు. రాష్టములో మొట్ట మొదటి సారిగా అంగన్వాడీ కేంద్రాల పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలు ఎక రూప దుస్తుల పంపిణీ ప్రారంభించడం లో భాగంగా ,గతములో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్టంలో అంగన్వాడి పిల్లలకి యూనిఫామ్ ఇవ్వడమే కాకుండా ఐదు రకాల ఫ్రీ స్కూల్ మెటీరియల్ ఇవ్వడం జరిగిందనీ, ప్రైవేట్ స్కూల్ దీటుగా ఇంగ్లీష్ మీడియం చెప్పడం జరుగుతుందనీ, పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా అక్షరాభ్యాసం, అన్నప్రాసన గర్భిణీ స్త్రీలకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా శిశు సంక్షేమ అధికారిని కె. శిరీష, మండల అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ సూపర్ వైజర్లు , టీచర్లు, లబ్ధి దారులు, గర్భిణీ స్త్రీలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత

**కే శిరీష జిల్లా సంక్షేమ అధికారిణి,**
**బాలలు తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి**
**..రామకృష్ణ ఎంపీడీవో**



**ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :**సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, ములుగు నందు, అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్స వం కార్య క్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి శిరీష, రామ కృష్ణ గారు, హాజరై వారి యొక్క సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎవరైతే పిల్లలు జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, వివిధ రంగాలలో పాల్గొని, విజేతగా నిలిచిన పిల్లలకి జిల్లా బాలు పరిరక్షణ విభాగం వారి ద్వారా పురస్కారాలు అందుకోవడం జరిగింది. జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి శిరీష గారు మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన చిన్నారులకు బాలల దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలలు ఈ సమాజానికి అమూల్యమైన సంపద అని, వారంతా తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలనీ, అప్పుడే సమాజంలో బాలల పైన హింస తగ్గే అవకాశం ఉంది అని అన్నారు. బాల బాలికలు ఎలాంటి వివక్షకు గురికాకుండా చక్కగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ములుగు జిల్లా మారుమూల ప్రాంతమైనప్పటికీ ఇక్కడి పిల్లలు చక్కగా చదువుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో రామ కృష్ణ గారు మాట్లాడుతూ బాల బాలికలు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్న ఎదగాలని, ఈ సమాజం లో ఉన్న మూఢ కట్టుబాట్లను చేరిపివేసి సమాజం లో ఉన్నతంగా అభివృద్ధి చెందాలని సూచించారు. బాలల తమ హక్కుల పైన అవగాహన కలిగి ఉంటే తద్వారా చట్టపరమైన సహకారాన్ని పొందడానికి వీలుంటుందని అన్నారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్ మాట్లాడుతూ బాలల పరిరక్షణ విభాగము జిల్లా మరియు చైల్డ్ హెల్ప్ లైన్ లో ఆధ్వర్యం లో జిల్లాలో అందిస్తున్న బాలల రక్షణ సేవలను గురించి వివరించారు. అనంతరం ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా నుండి జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన చిన్నారులను విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా జ్ఞాపికను అందించడం జరిగింది. ఆ తదనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యం లో రూపొందించిన బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. భూఈ కార్యక్రమం లో సోషల్ వర్కర్ జ్యోతి, రాజు, ఉపాద్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ క్రీడలలో ములుగు బాలికల ప్రతిభ

**ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన**
**సాంఘిక సంక్షేమం పాఠశాల విద్యార్థినులు**
**రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినులు**
**విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు**

**ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :** ములుగు : జోనల్ స్థాయి క్రీడలలో ములుగు సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థినులు పతకాల పంట పండించి, పలు క్రీడలలో ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు, ఈ నెల 11 నుండి 14 వరకు లక్షెట్టిపేటలో కాళేశ్వరం 10వ జోనల్ స్థాయి గురుకుల పాఠశాల క్రీడా పోటీలలో ములుగు సాంఘిక సంక్షేమ పాఠశాల బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, వివిధ క్రీడా అంశాలలో స్వర్ణ పతకాలు 8, రజత పతకాలు2, కాంస్య పతకాలు 2 సాధించి ఓవరాల్ చాంపియన్ షిప్, మరియు అండర్ 19సం.రాలలో కబడ్డీలో రన్నరప్, చెస్ స్వర్ణం, అండర్ 14 లో టెన్నికైస్ లో రన్నరప్ గా నిలిచి, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు, ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ నర్మద భాయ్ విద్యార్థులను అభినందించి, మాట్లాడారు విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని, క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు స్నేహభావం ఏర్పడుతుందని, క్రీడలలో మరింత ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆమె అన్నారు, ఈ సందర్భంగా విద్యార్థినులను ప్రిన్సిపాల్ నర్మద భాయ్, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, పీ డి. త్రివేణి, పీ ఈ టీ శ్రీలత, ఉపాద్యాయులు,సహకార బృందం అభినందించారు.



# ములుగు వార్త

## అంగన్వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి

**పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క**



**ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో జిల్లా సంక్షేమ అధికారిని కె శిరీష అధ్యక్షతన అంగన్వాడి కేంద్రాలకు పూర్వ ప్రాథమిక విద్యా సామాగ్రి నీ మరియు అంగన్వాడి కేంద్రంలోని ప్రీస్కూల్ పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క విచ్చేసి సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అనంతలక్ష్మి సరస్వతి రమాదేవి, కళావతి మరియు అంగన్వాడీ టీచర్లు మాధవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మదీనా మజీద్ కు ప్రహరీ గోడ నిర్మించాలి

**మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేసిన సర్వర్ అహ్మద్**

**ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో గల మదీనా మజీద్ ప్రహరీ గోడ డ్రైనేజ్ మంజూరు చేయాలని మదీనా మజీద్ వ్యవస్థాపక అధ్యక్షులు సర్వర్ మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేశారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పాటుపడతానని సీతక్క ఇచ్చిన హామీ ప్రకారం మసీదుకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మదీనా మజీద్ వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ సర్వర్ అహ్మద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలపై కళా ప్రదర్శన

**మూఢనమ్మకాల నిర్మూలన పై ఆటపాటలతో అవగాహన**
**జంగాలపల్లిలో సారధి కళాకారుల సాంస్కృతిక ప్రదర్శన.**



**ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన విజయోత్స వాలలో భాగంగా ఈరోజు మలుగు జిల్లా జంగాలపల్లి గ్రామంలో ప్రజాపాలన తో పాటు మూఢనమ్మకాల పైన ప్రజలకు అర్థమయ్యే విధంగా ఆటపాటలతో అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా ఇప్పటివరకు ప్రజలకు చేరువైన మరియు చేరనున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వాటి ఆవశ్యకతను తెలియజేస్తూ వివరించారు. రాష్టంలో ప్రజా పాలన ప్రజా విజయోత్స వాల కార్యక్రమంలో ప్రజాపాలన కళాయాత్రతో పల్లె పల్లె తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారు, పండుగలా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేస్తూ పథకాల పైన అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ..ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు గ్రామ కార్యదర్శి తోపాటు కళాబృంద నాయకులు గోల్కొండ బుచ్చన్న, ఈర్ల సాగర్, కనకం రాజేందర్, రామంచ సురేష్, రేలా కుమార్, ఉండ్రాతి భాస్కర్, కామెర దీపక్, మొగిలిచర్ల రాము లు పాల్గొన్నారు.

# చెరువుల మరమ్మతు పనులపై పట్టింపేది



**మరమ్మతులు లేక మరుగునపడిన కాకతీయ చెరువులు**
**సాగునీరు అందక బీళ్లుగా మారిన పొలాలు**
**ఆందోళనలో రైతులు, అరకొరగా పంటల సాగు**
**వర్షాలు కురిస్తేనే పంటలు లేదంటే కరువే**
**అధికారులు పట్టించుకోరు .. నిర్లక్ష్యంగా ఉంటున్న పాలకులు**

**తాడ్వాయి, నవంబర్ 20,ప్రభాతవార్త:** ఏజెన్సీ గ్రామాలలోని చెరువుల మరమ్మతులపై పట్టింపేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ సాగు బడిపైనే ఆధారపడిన గ్రామాలు అధికంగా ఉన్నాయి. మండలంలోని నర్సింగా పురంలో కాంబోజి చెరువు, గంగారంలోని పెద్ద చెరువు, పాలువపల్లిలోని వెంగమాంబ చెరువు, బయ్యక్కపేటలోని చెక్కరతోగు ప్రాజెక్టు ఈ చెరువులు కాకతీయులు నిర్మాంచారు. 12వ శతాబ్దంలో ఓరుగల్లును పాలించిన సమయంలో చెరువులను నిర్మించి సాగునీరు సౌకర్యం కల్పించారు. వరదలకు తూము మత్తడి, కాలువలు మరమ్మతు లేక నీరంతా వృధాగా పోతుంది. 25 సంవత్సరాల కాలంగా చెరువులపై దృష్టి పెట్టిన నాధులే లేరని రైతులు ఆరోపిస్తున్నారు. సాగునీరు అందక ఒకొక్క చెరువు కింద వందలాది ఎకరాలు బీళ్లుగా ఉన్నాయి. పంటలు పండక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ చెరువులపై దృష్టి పెడితే కాలువలు, తూములు మరమ్మతులు చేపడితే పొలాలు సాగులోకి వస్తాయి. చెరువులపై ఇప్పటికైనా తాగునీటిశాఖ అధికారులు దృష్టి పెట్టి మరమ్మతు పనులు చేపట్టాలని కోరుతున్నారు. కాకతీయ రాజులు చేపట్టిన ఈ చెరువులలో చిన్న చిన్న పనులే కాని అధికారులు పట్టించుకోక వదిలేశారనే విమర్శలు వస్తున్నాయి. మంత్రి సీతక్క చొరవ తీసుకొని చర్యలు చేపడితే తప్పకుండా పనులు అవుతాయని రైతులు అంటున్నారు. కాకతీయ రాజులు నిర్మించిన చెరువులు చె క్కుచెదరకుండా ఉన్నాయంటే ఆ కాలంలో చేపట్టిన పనులు ఎంత బలంగా ఉన్నాయో తెలుస్తుంది.

# డబుల్ ఇళ్ల పనులకు మోక్షం ఎప్పుడో....?



**అసంపూర్తిగా వదిలిన అధికారుల వ్యవహారం**
**ప్రభుత్వం లక్షలు వెచ్చించినా లక్ష్యం నెరవేరలేదు**
**ఈ డబ్బులు ఏమైనట్లు ... ఎవరు మాయం చేశారు**
**అధికారులు పట్టింపేది..కమిటీ సభ్యులు మౌనంగా ఉండటం ఏంటి**
**ఆందోళన చెందుతున్న లబ్దిదారులు**

**తాడ్వాయి, నవంబర్ 20,ప్రభాతవార్త:** పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ ఇళ్ల డబ్బులు గోల్ మాల్ చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా, 20 మంది లబ్దిదారులకు డబుల్ ఇళ్లు నిర్మించగా, అసంపూర్తిగానే వదిలేశారు. ఈ పనులకు మోక్షం ఎప్పుడని ప్రశ్నిస్తున్నారు. మండలంలోని గంగారం, ఇమ్మడిగూడెం, అన్నారం, ( గ్రామాల్లోని నిరుపేద ప్రజలను ఎంపిక చేసి 20 మందికి గాను అన్నారంలోని పెద్ద చెరువుకు వెళ్లే దారిలో ప్రభుత్వ భూమిని ఎంపిక చేసి ఇళ్లను నిర్మించారు ఇళ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ సగం పనుల వరకు నిలిచిపోయాయి. దీని వల్ల లబ్దిదారులు ఇళ్లలోకి రాకుండా అయిపోయారు. దీని కారణంగా అసంపూర్తిగా నిలిచినఇళ్లుపట్టించుకునే వారే కరువయ్యారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిర్మించిన ఇళ్లను అధికారులు కూడా కన్నెత్తి చూడటం లేదు. కమిటీ సభ్యులు కూడా పట్టించుకోవడంలేదని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. పేదలు తమకు డబుల్ బెడ్ రూం ఇళ్లు వస్తున్నాయని ఆశతో ఉండ పోయారు. కాని వారి ఆశలు అడి ఆశలుగానే మిగిలిపోయి గడ్డి గుడెసెల్లోనే ఉండాల్సి వచ్చింది. ఒకొక్క ఇంటింటి రూ. 5. 50 లక్షల చొప్పున డప్పులు వెచ్చించి రూ. 1 కోటి 10 లక్షల వరకు ప్రభుత్వం మంజూరు చేసింది. అధికారుల మాయలో కమిటీ సభ్యుల గోల్ మాలో తెలియకుండానే పోయిందని లబ్దిదారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. 75 శాతం వరకు ఇళ్లు పూర్తయ్యాయని, 25శాతం మాత్రమే పూర్తి కావాల్సి ఉందని అంటు న్నారు. మిగతా డబ్బులు లేవని అనడంపై అనుమానాలు వ్యక్తం అవు తున్నాయి. ఇప్పటికైనా మిగతా పనులను పూర్తి చేసేందుకు సంబంధితశాఖ అధికారులను ఇళ్లను పరిశీలించాలని లబ్దిదారులు కోరుతున్నారు.

## కోటగుళ్ళ లో మెపా అధ్యక్షుడు డా. శ్రీనివాస్ దంపతుల పూజలు

**ములుగు (గణపురం), నవంబర్ 20, ప్రభాతవార్త :**



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీక మాస ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం ..ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్సంగీత దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్ళకు వచ్చిన శ్రీనివాస్ సంగీత దంపతులను ముదిరాజ్ మహాసభ మండల నాయకుల ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా నాయకులు చాడ కృష్ణస్వామి ముదిరాజ్ సోషల్ మీడియా ఇన్చార్జి జోడు ప్రదీప్ ముదిరాజ్, మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్, జిల్లా నాయకులు ఆకుల సుభాష్,మెపా జిల్లా కోశాధికారి జోడు ఈశ్వర్, అల్లం స్వామి, జిల్లా సంయుక్త కార్యదర్శి సమ్మెట కృష్ణ, మత్స్యశాఖ మాజీ సొసైటీ చైర్మన్ మునగాల రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ మండల యూత్ అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, ఈడ బోయిన రాకేష్ ముదిరాజ్ శివకృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణకు కాంపౌండ్ వాల్ నిర్మించాలి

**అభివృద్ధి కమిటీ చైర్మన్ కార్పోతుల యాదగిరి**
**అమ్మ ఆదర్శ పాట చైర్మన్లు స్వరూప కవిత**



**ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :** ములుగు జిల్లా లక్ష్మీదేవి పేట గ్రామంలో ఉన్న పాఠశాల ఆవరణకు కాంపౌండ్ వాల్ నిర్మాణం ఏర్పాటు చేయాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ సూత్రాల రవి లు ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కాకపోతే యాదగిరి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు పనిచేయని స్వరూప కవిత లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ సీతక్కకు వినతి పత్రం అందజేశారు. గతంలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన గోడను కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేసి పాఠశాల భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారని ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియపరచినట్లు వారు పేర్కొన్నారు. పాఠశాలలో ఉన్నత తరగతులు ప్రాథమిక పాఠశాల తరగతు నిర్వహించడం వల్ల తరగతి గదుల కొరత ఉందని పాఠశాలకు నాలుగు చొప్పున ఎనిమిది తరగతి గదులు నిర్మించాలని వారు విన్నవించారు అలాగే ఉన్నత పాఠశాల పిల్లలకు కూర్చోవడానికి కనీసం డిస్క్ బెంచీలు లేవని దీనితో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అలాగే తాగునీటి వసతి లేనందున ఆర్వో ప్యూరిఫైయర్ను మంజూరు చేయాలని వారు వినతిపత్రంలో మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో కలం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సర్వేర్ అహ్మద్ ఉపాధ్యాయులు బండి సురేష్ సుధాకర్ గ్రామస్తులు తదితరులున్నారు.

# ఏటూరునాగారం వార్త

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

**వాజేడు ప్రభాత వార్త :**



వాజేడు మండలం ధర్మవరం గ్రామంలో తీళిళీ పార్టీ కార్యకర్త గార వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వెంకటేశ్వర్లు పార్ధివ దేహానికి నివాళులర్పించిన వాజేడు మండల తీళిళీ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమళ్ల రామకృష్ణ రెడ్డి దహన సంస్కారాల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు వాజేడు మండల తీళిళీ పార్టీ తరపున 5000 వెలు రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు. ఈరోజు సందర్భంగా అయన మాట్లాడుతూ వెంకటేశ్వర్లు బి ఆర్ యస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని అయన అకాల మరణం పార్టీ కి తీరని లోటని అన్నారు. అనంతరం మృతదేహానికి నివాళు లర్పించారు. ఈరోజు కార్యక్రమం లో వాజేడు మండల తీళిళీ పార్టీ నాయకులు బొల్లే సూర్యం,కొత్తగట్టు సాంబమూర్తి, గొంది రమణారావు, చెన్నం సాంబశివరావు,షేక్ నిజాముద్దీన్, గారతిరుపతి, కీసారి రాజు,తొందే సుధాకర్, గార ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాలపై సారథి కళాకారుల ప్రదర్శన



**ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాల ప్రజల్లో చైతన్యం కల్పించడానికి ఈనెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ములుగు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎండి రహీముద్దీన్ కళా బృందం బుధ వారం తాడువాయి మండలం కాటాపూర్ బిరెల్లి , ఊరట్టం గ్రామాలలో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళాజాత నిర్వహించారు. ఒక్కొక్క పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్ రేలా విజయ్, బోడ కిషన్, అమ్మ పాట తిరుపతి ,గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ రోడ్డు పనులు ప్రారంభించిన మంత్రి



**ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :** బుధవారం వెంకటాపూర్ మండలం బుర్గుపేట గ్రామంలో ఆర్ అండ్ బి. రోడ్డు నుండి రామకిష్టా పూర్ వరకు 150.00 లక్షల నిధుల అంచనతో రోడ్డు ప్రత్యేక మరమ్మత్తులు పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తొ భూ కలసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరెడ్డి భగవాన్ రెడ్డి మల్లాడి రామ్ రెడ్డి బండి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలకు పాల్పడొద్దు..

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్..



**టేకుమట్ల నవంబర్ 20 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని మద్ధతు ధరతో కొనుగోలు చేసి రైతుల సంక్షేమ అభివృద్ధికి పాటుపడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణరావు అన్నారు. బుధవారం టేకుమట్ల మండలంలోని టేకుమట్ల, పంగిడిపల్లి, రామక్రిష్ణాపూర్ (వి), వెంకట్రావుపల్లి గిర్మళ్ళపల్లిలో గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను భూపాల పల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణరావు రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని తాలు, తేమ లేకుండా 17 శాతం మాచర్ వచ్చే విధంగా అరబెట్టి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని ఆయన అన్నారు. వరి ధాన్య కొనుగోలు కేంద్ర నిర్వాహకులు 40 కిలోల 650 గ్రాముల తూకం వేయాలని, తూకంలో అవకతకవలు జరిగినట్లుగా తేలితే వరి కొలుగొని కేంద్రాల నిర్వాహకులపై, మిల్లు యజమానులపై చర్యలు తప్పవని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని విధాల వసతులు తప్పనిసరి కల్పించాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాణరావు హెచ్చరించారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వరి ధాన్యం దొడ్డు రకం 2320 రూపాయలు, సన్న ధాన్యానికి అదనంగా 500 రూపాయల బోనసులు ప్రభుత్వం ప్రకటించిందని రైతులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కే విజయలక్ష్మి, ఎంపిడివో పనస అనిత, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు వైనాల రవీందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, చిట్యాల మార్కెట్ కమీటి చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యం, చిట్యాల పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, మాదం కొమురయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కనుమరుగుల సంపత్, లింగంపల్లి కిరణ్‌రావు, జిల్లా నాయకులు కత్తి సంపత్‌గౌడ్, మండల నాయకులు అనిల్, దాసరి కుమారస్వామి, గునిగంటి మహేందర్‌గౌడ్, నాంపల్లి వీరేశం, ఎలబోయిన రాజేందర్, కొయ్యల చిరంజీవి, అడగానీ రామారావు, వయా గ్రాముల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పత్తుల గణం... సరైన ఆహారమే గగనం

## ఈట్ రైట్ ఫుడ్ సర్వేలో వెల్లడి

## సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్

**నెక్కొండ, నవంబర్ 20, ప్రభాతవార్త**




ఆహార ఉత్పత్తులలో మన దేశం గణనీయమైన పురోగతి సాధిస్తున్నప్పటికి వివిధ వర్గాలకు కల్తీ లేని ఆరోగ్యకరమైన సరైన ఆహారం అందడం మాత్రం గగనంగానే ఉందని కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్ అన్నారు. సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి ఆధ్వర్యంలో సిసిఐ రాష్ట్ర అధ్యక్షులు మొగిళిచర్ల సుదర్శన్‌తో కలిసి అక్టోబర్ 14 నుండి ప్రభుత్వ గుర్తింపు పొందిన వినియోగదారుల సంఘాల ప్రతినిధులతో వివిధ ప్రాంతాల్లో ఈట్ రైట్ ఫుడ్ అనే అంశంపై నిర్వహించిన సర్వే రిపోర్టును జాతీయ వినియోగదారుల సదస్సులో సమర్పించి మాట్లాడారు. బుధవారం సర్వే రిపోర్టులోని అంశాలను నెక్కొండలో స్థానిక పాత్రికేయులకు వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న వ్యవసాయ విధానాలతో ఆహార ఉత్పత్తులు గణనీయంగా పెరుగుతున్నప్పటికి పేద, మధ్యతరగతి ప్రజలకు ఇప్పటికీ ఆరోగ్యకరమైన సరైన ఆహారం అందడం లేదని అన్నారు. మన దేశంలో 70 శాతం మందికి సరైన ఆహారం లేదన్నారు. ఈ రీజన్‌తో ఏడాదికి ఎంతో మంది చనిపోతున్నారంటే... ఆహార రంగంలో దేశం పురోగమిస్తోందని, అయితే ఆహారం ఆరోగ్యకరంగా ఉండడం లేదని పలు గణాంకాల ద్వారా తెలుస్తోందన్నారు. మన దేశంలో 70 శాతం మందికి సరైన ఆహారం లేదని, ఈ కారణంతో ప్రజలు ప్రాణాంతక బ్యాగుల బారిన పడి చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలు, కరోనా వైరస్ వెలుగులోకి వచ్చిన అనంతరం ప్రపంచ దేశాల ఆర్ధిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపించిందని, పేద దేశాలు మరింత పేద దేశాలుగా మారిపోయాయన్నారు. మొత్తం ప్రపంచ జనాభాలో 42 శాతం మంది ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారని ఇక భారతదేశంలో అయితే 71 శాతం మంది ప్రజకు సరైన పోషకాహారం లభించడం లేదని తెలుస్తోందన్నారు. ఫలితంగా మధుమేహం, శ్వాసకోశ వ్యాధి, క్యాన్సర్, గుండె జబ్బులు వంటి ఆహార- ప్రమాద సంబంధిత వ్యాదులతో ఏటా 1.7 మిలియన్ల మంది మరణిస్తున్నారన్నారు. ఇందుకోసం ప్రభుత్వాలు, వినియోగదారుల సంఘాలు క్షేత్రస్థాయిలో మరింత సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా సీసీఐ జాతీయ అధ్యక్షులు ప్రీతిపాండే, జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు, చక్రపాణిలు, శ్రావణ్‌కుమార్‌కు ప్రశంస పత్రం అందజేశారు.

# బాల్యంలో విద్యపై ఆసక్తి ఉంటేనే జీవితలక్ష్యాలను చేరుకుంటారు




## -సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్

**జనగామ టౌన్, ప్రభాతవార్త :**

విద్యార్థిని విద్యార్థులు బాల్యంలో విద్యపై ఆసక్తి కలిగి ఉంటేనే జీవితం లక్ష్యాలను చేరుకుంటారని జిల్లాన్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవంను పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని తెలంగాణ సోషల్‌వెల్ఫేర్ స్కూల్, జూనియర్ కాలేజ్ (బాలురు)లో డీఎల్ఎస్ఏ, డీసీపీయు, చైల్డ్‌లైన్, స్కోప్ ఎన్జీవో సంయుక్తంగా ఏర్పాటు చేసిన బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లాన్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు బాలల హక్కులు, బాధ్యతలు, బాల్యంలో విద్యపై ఆసక్తి కలిగి ఉంటేనే జీవితం లక్ష్యాలను చేరుకుంటారన్నారు. అలాగే యువత చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. అనంతరం జనగామ సీడబ్ల్యుసీ చైర్‌పర్సన్ ఉప్పలయ్య మాట్లాడుతూ పిల్లలకు అంతర్జాతీయ బాలల హక్కుల ఒప్పందం ప్రకారం పిల్లలకు హక్కులను కల్పించడం జరిగిందన్నారు. డీసీపీఓ రవికాంత్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను ఏర్పర్చుకని వాటి సాధనకోసం నిరంతరం కృషిచేయాలని తెలిపారు. చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ రవికుమార్ మాట్లాడుతూ పిల్లలకుచైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను గురించి వివరిస్తూ ఎవరైనా ఆపదలో బాలలు ఉంటే 1098 నంబర్‌కు ఫోన్‌చేసి బాలలను కాపాడడంలో ప్రతీ ఒక్క విద్యార్థి ముందుండాలని కోరారు. కార్యక్రమంలో స్కోప్ ఎన్జీవో ప్రాజెక్టు కోఆర్డినేటర్ మనోజ్‌కుమార్, డీసీపీయు యూనిట్ ప్రణయ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గురిజాల బాలిక జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎన్నిక



**నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త**

మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన మొగులోజు సిరి జాతీయ క్రీడ హాకీ అండర్-17 విభాగంలో జాతీయ స్థాయికి ఎన్నికై ఈ నెల 22 నుండి 27 వరకు హరియాణ రాష్ట్రం రోతక్ జిల్లాలో జరుగు జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున హాకీ ఆడబోతున్నట్లు గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షుడు,వ్యవస్థాపకులు గొలనకొండ వేణు, ప్రధాన కార్యదర్శి చుక్క రాజేందర్ గౌడ్ బుధవారం మీడియాకు తెలిపారు.గురిజాల గ్రామానికి చెందిన మొగులోజు రాజు వడ్రంగి పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.చిన్నతనంలోనే తన కూతురు సిరిలోని ఆటలపై ఉన్న మక్కువను గ్రహించిన తల్లిదండ్రులు రాజు,రజిత పేదరికంలో ఉన్నప్పటికీ తన కూతురును ఎలాగైనా దేశం కోసం ఆడించాలని అనుకున్నారు.దాని కోసం ఆదిలాబాద్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌ను ఎంచుకొని అందులో చేర్పించారు.చదువుతో పాటు సిరి హాకీ క్రీడ కోచ్ పెద్దవారు శ్రీనివాస్ దగ్గర పూర్తిస్థాయిలో శిక్షణ పొంది మెలుకువలు నేర్చుకుంది.ఈనెల 11, 12, 13 తేదీలలో నిజామాబాద్ జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 68వ వార్షికోత్సవం సందర్భంగా నవ్య భారతి గ్లోబల్ హైస్కూల్‌లో సిరి ఆదిలాబాద్ జిల్లా జట్టు తరుపున హాకీ క్రీడ ఆడి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యింది.ఈనెల నవంబర్ 22 నుండి 27 వరకు హరియాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయ స్థాయిలో ఆడనుంది.ఉద్యోగుల ఐక్యవేదికతో పాటు గ్రామ ప్రజలు సిరిని అభినందించి జాతీయ స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.దీంతో ఎనిమిదవ తరగతి చదువుతున్న సిరి అందరికి స్పూర్తిగా నిలుస్తుంది.

# గ్రూప్-4 ఎంపికైన అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన

## జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గ్రూప్-4 పరీక్షలో జనగామ జిల్లానుంచి 54మంది ఎంపికయ్యారని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా బుధవారం 50మందికి చెందిన ధ్రువపత్రాల పరిశీలన పూర్తయినట్లు వివరించారు. మిగిలిన నలుగురు మంది అభ్యర్థులు ఈనెల 21వ తేదీ చివరి తేదీ అయినందున హాజరుకాని నలుగురు అభ్యర్థులు తప్పనిసరిగా 21న గురువారం ఒరిజినల్ ఎడ్యుకేషనల్ ధ్రువపత్రాలతో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో హాజరు కావాలని కోరారు. అదేవిధంగా ఎంపికైన అభ్యర్థుల పరిశీలన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# సర్వే వివరాలను సరిగ్గా నమోదు చేయాలి

## జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

సమగ్ర కుటుంబ సర్వే ఫారంలో ఉన్న ప్రతీ ప్రశ్నకు సంబంధించిన వివరాలన్నీ అతిముఖ్యమైనవని, అవన్ని జాగ్రత్తగా డేటా ఎంట్రీ కావాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. బుధవారం వీసీహాల్‌లో డేటా ఎంట్రీ గురించి మాస్టర్ ట్రైనర్‌లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ రాజకీయ సర్వేలోసేకరించిన విరవాలను సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శుక్రవారంనుంచి డేటా ఎంట్రీ ప్రారంభం కావాలని, అందుకు తగ్గట్టుగా మాస్టర్‌ట్రైనర్లు మండలస్థాయిలో డేటా ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతీ మండలంలో ఉన్న ఆపరేటర్ల డౌట్‌లను నివృత్తి చేయాలన్నారు. అవసరమైతే రెండుమూడు సార్లయినా డెమో చేపించాలన్నారు. సర్వేలో వచ్చిన వివరాలను సాఫ్ట్‌వేర్‌లోనమోదు చేసే ప్రక్రియలో ఎక్కడ తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయాలన్నారు. ఎమైనా డౌట్స్ ఉంటే ఎన్యుమరేటర్లను అడగాలన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్‌లు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## ప్రభుత్వ సంక్షేమ విజయాలను వివరించేందుకు కళాయాత్ర



వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ప్రభాతవార్త, పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** ప్రజా పాలన ఏడాది పూర్తి చేసు కుంటున్న సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ విజయాలను ప్రజలకు వివరించేందు కు ప్రజాపాలన విజయోత్సవ కళా యాత్రను ప్రారంభించినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కళాయాత్ర వాహనాలను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు నిర్వహణకు తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం ఎలాంటి డీవియేషన్ రాకుండా కళాయాత్ర కార్యక్రమాను కొనసాగించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ, మున్సిపల్ వార్డుల్లో విస్తృతంగా టీఎస్సెస్ కళాకారులు తమ ఆటా.. పాటలు, నాటికలు ద్వారా అవగాహన కల్పించడం ఈ కళా యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి రోజు మూడు గ్రామాల్లో ఆటపాటలు, నాటిక ప్రదర్శనలు నిర్వహించాలని అన్నారు. ఒక్కో కార్యక్రమం గంటన్నరకు తగ్గకుండా నిర్వహించలచాలని తెలిపారు. ఈ కార్యక్రమాలు ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ఆ ప్రకారమే ప్రదర్శనల ప్రణాళిక రూపొందించామని, ప్రణాళికలు ప్రకారం కళాయాత్ర నిర్వహించాలని సూచించారు. ఈనెల 28వ తేదీన, డిసెంబర్ 3వ తేదీన రాష్ట్ర సాంస్కృతిక శాఖ నుంచి అంతాదుల నాగరాజు, ఆలేఖ్య కళా బృందాలచే జిల్లాలో భారీ కళా ప్రదర్శన కార్యక్రమం ఏర్పా టు చేయబోతున్నట్లు తెలిపారు. టీఎస్సెస్ కళాకారులు, గ్రామీణ ప్రజలను చైతన్యపరిచే విధంగా ప్రదర్శనలు అందించాలని, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చేరువ చేసే విధంగా కళా ప్రదర్శనలు జరగాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రాధాన్యంతో కూడిన షెడ్యూల్ ప్రకారం యాత్రలు కొనసాగాలని, ప్రజాపాలన కళా యాత్రలో ప్రజలు, అధికారులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాలను మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఎవరైనా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఆర్వో ఆయుబ్ అలీ, టీఎస్సెస్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతుల తో దిగుబడి పొందవచ్చు: డిహెచ్ ఎస్ ఓ



**భీమదేవరపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త:** ఫామ్ ఆయిల్ తోటల పెంపకంలో మంచి యాజమాన్య పద్ధతులతో రైతులు అధిక దిగుబడి పొందవచ్చుని డిహెచ్ఎస్ఓ వెంకటేశం సూచించారు. బుధవారం రోజున కే ఎన్ బయోసైన్స్ డిఎం రంజిత్ ఆధ్వర్యంలో కొత్తపల్లి నిమ్మ రాజిరెడ్డి పామాయిల్ తోటలో ఏర్పాటు చేసిన పామాయిల్ రైతులు అవగాహన సదస్సులో డిహెచ్ఎస్ ఓ మాట్లాడుతూ పామాయిల్ తోటలకు చీడా పీడా రాకుండా ఉండేందుకు రైతులు మంచి యాజమాన్య పద్ధతుల ద్వారా నివారిస్తూ అధిక దిగుబడిని పొందవచ్చునని పామ్ ఆయిల్ఒక తన్నుగెల ధర 19 వేల రూపాయలు మార్కెట్లో లభిస్తుందని రైతులు గమనించాలని అన్నారు. అనంతరం హార్టికల్చర్ ఆఫీసర్ సుస్మిత రైతులకు పామాయిల్ పంటల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ టేక్ రాకేష్, డి సి ఓ భవాని ప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్స్ రవి వర్మ, అరుణ్, మహిపాల్ పామాయిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాల శుభసందర్భంగా కార్లతో ర్యాలీ

**ర్యాలీతో కూడిన యాత్ర కరపత్ర ఆవిష్కరణ**

**హాజరైన రాష్ట్ర కార్యదర్శి ఉపాధ్యక్షులు.. మేకల చేరాలు..**



**ప్రభాత వార్త ఎల్కతుర్తి:** మండల కేంద్రములో స్థానిక. అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రికను ఆవిష్కరణ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26న భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కార్లతో యాత్ర ఉంటుందని హుస్నాబాద్ నియోజకవర్గములో ముగింపు సభ ఉంటుందని ఈసందర్భంగా అన్నారు.

ఈ కార్యక్రమములో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు రాష్ట్ర ఉపాధ్యక్షులు, కండె సుధాకర్ , హుస్నాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, గొర్రె థామస్ హన్మకొండ కో కన్వీనర్ సాతురి.రాజమోళి కట్కూరి జగ్జీవన్, మేకల ఐలయ్య, మైస అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** వరంగల్ మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు సోదరుడు ఆనారోగ్యంతో ప్రతిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఇట్టి విషయం తెలుసుకొని బుధవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ 33వ డివిజన్ మహిళా సీనియర్ నాయకురాలు మణెమ్మ మోకాలి గాయంతో చికిత్స పొందుతుండగా సంరక్ష ఆసుపత్రి కి వెళ్లి ఆమెను పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## అన్యాక్రాంతమైన గోవిందరాజస్వామి ఆలయ భూములను రక్షించండి

**తాహసిల్దార్ ఇక్బాల్‌కు వినతిపత్రం**

**అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి**



**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:** వరంగల్ మండల తాహసిల్దార్ ఇక్బాల్ ను శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి తో పాటు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గొంతి మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ గోవిందరాజస్వామి దేవస్థానానికి సంభందించిన సర్వేనెంబర్ 15/2..లో ఉన్న 5 ఎకరాల 25 గుంటల భూమి యందు స్థానిక నాయకుల అండదండలతో కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని ఇట్టి భూ ఆక్రమణల పై అక్రమ నిర్మాణాల తొలగింపు అంశం పై ఎమ్మార్వో కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇట్టి విషయంపై వరంగల్ ఎమ్మార్వో ఇక్బాల్ స్పందిస్తూ గతంలో 15/2 సర్వేనెంబర్ యందు ఆలయ భూములలో రెండు మూడు పర్యాయాలు సర్వే నిర్వహించడం జరిగిందని ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు అతి త్వరలో వెల్లడిస్తామని అన్యాక్రాంతమైన 5 ఎకరాల 25 గంటల భూమి త్వరలో గోవిందరాజస్వామి దేవాలయానికి వచ్చే విధంగా తప్పకుండా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, గొంతి మోహన్ రెడ్డి ఎమ్మార్వో ఇక్బాల్ ను శాలువాతో సన్మానించడం జరిగింది.

## అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశం

**నగర మేయర్ గుండు సుధారాణి**



**ప్రభాతవార్త, పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:** గ్రేటర్ వరంగల్ నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జనరల్ ఫండ్, సీఎం ఏ, తదితర పథకాల క్రింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని మేయర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ మంగళవారం ముఖ్యమంత్రి నగర పర్యటనలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ అభివృద్ధి పనులకు రూ. 4170 కోట్లు, వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయుటకు రూ.187 కోట్లు నిధులు విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి హామీ నిధులు (సి ఎం ఏ), పట్టణ ప్రగతి, జీ ఓ 65 కు సంబంధించి గతంలో నిధులు విడుదల చేయక పోవడం వల్ల అట్టి పనులు మధ్యలోనే నిలిచి పోయాయని, రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందున, అట్టి పనులలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈ లు మహేందర్ శ్రీనివాస్ సంతోష్ బాబు డి ఈలు సారంగం కార్తీక్ రెడ్డి రవికిరణ్ రాజ్ కుమార్ ఏఈలు డిబిలు తదితరులు పాల్గొన్నారు

## పేదలకు ప్రభుత్వం అండగా నిలవాలి



**ఐనవోలు,ప్రభాతవార్త:** వెనుకబడిన అణగారిన మధ్యత రగతి ప్రజలందరికీ ఉచిత విద్య వైద్యం ఇల్లు భూమి ఉపాధి అవ కాశాలను ప్రభుత్వమే అందిం చాలని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఐనవోలు మండల క మిటీ నాయకులు బుధవారం డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కా ర్యక్రమంలో మండల అధ్యక్షులు కొత్తూరు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు కొ త్తూరు కుమార్, ప్రధాన కార్యదర్శి నస్కూరి రాజేందర్, మండల నా యకులు కొత్తూరు జైపాల్, కొత్తూరు అనిల్ తదితరులున్నారు.

## పాల సంఘాలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



**భీమదేవరపల్లి , ప్రభాతవార్త:** భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన ముల్కనూర్ మహిళా సహకార డైరీ అనుబంధంతో రెండు పాల సంఘాల ను బుధవారం రోజున డైరీ అధ్యక్షురాలు ధనుశ్రీ ఆధ్వర్యంలోమాజీ ఎమ్మెల్యే ఎం సి ఆర్ సి అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఈ ప్రాంత రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధి చేసుకొని ఆర్థికంగా పరిపుష్టి పొందడం కోసం మహిళా డైరీ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరీ జనరల్ మేనేజర్ భాస్కర్ రెడ్డి మరియు పాలకవర్గ సభ్యులు మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# డిగ్రీకాలేజీలో చైన్‌స్నాచింగ్ చేసిన నిందితుడి అరెస్ట్

*జనగామ టౌన్, నవంబరు 20 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాల లైబ్రరీలోకి చొరబడి చైన్‌స్నాచింగ్ చేసిన నిందితుడిని అరెస్టు చేసినట్లు ఏసీపీ కె.పార్థసారథి తెలిపారు. ఈసందర్భంగా జనగామ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసీపీ కె.పార్థసారథి నిందితుడి అరెస్టును చూపారు. ఈసందర్భంగా ఏసీపీ పార్థసారథి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా బక్కరుప్పుల తండాకుచెందిన కేలోత్ సాయికృష్ణ(23) జనగామలోని ఏబీవీ డిగ్రీ కాలేజీలో బీఎస్సీ ఎంపీలో అతను 2023సంవత్సరంలో డిగ్రీ పూర్తిచేశాడని, అతను చదువుకుంటు హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్‌లో ఉంటూ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవాడని, డబ్బులు లేక కొన్నిరోజులు విజయవాడలోని అతని అక్కదగ్గర ఉంటూ అపోలో ఫార్మసీలో పనిచేశాడని, అక్కడ వారి అక్క బావలతో గొడవపడి అక్కడినుంచి అతని ఇంటికివెళ్లిపోయాడని, ఏమీ తోచక ఇంటినుంచి గత నెల 14న జనగామకు వచ్చి గతంలో నిందితుడు డిగ్రీ చదువుతున్న సమయంలో ఉన్న ఎస్సీ హాస్టల్‌లో ఉంటూ జాబ్ దొరకకపోవడంతో ఆన్‌లైన్‌లో (డఫాబెట్) బెట్టింగ్ ఆడి డబ్బులు పోగొట్టుకున్నాడని తెలిపారు. కాగా, హాస్టల్‌వార్డెన్ కాలేజీ అడ్మిషన్ లేనిది హాస్టల్‌లో ఉండవద్దని చెప్పడంతో ఈనెల 4వ తేదీన ఏబీవీ డిగ్రీ కాలేజీకి పీజీ అడ్మిషన్‌కోసం వెళ్లినట్లు అక్కడ లైబ్రేరి ఇన్‌ఛార్జి




భూక్య ఉపేందర్ వికలాంగుడుగా గమనించి దొంగతనం చేద్దామని అనుకొని మరుసటి రోజు 5వ తేదీన ఉదయం ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైబ్రేరియన్ కంటే ముందే అతను కాలేజీకి వెళ్లి లైబ్రరీ రూం దగ్గర ఉండగా కొద్దిసేపటికే భూక్య ఉపేందర్ రాగానే అతడి వద్దనుంచి తాళం తీసుకొని డోర్‌లాక్ తీశాడని, అనంతరం లైబ్రేరియన్ లోనికి వెళ్లి కిటికీలు తీద్దామని వెళ్తుతుండగా సాయికృష్ణ లైబ్రేరియన్ ఉపేందర్‌ను వెనుకనుంచి కిందపడేసి మెడలోని బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడన్నారని తెలిపారు. ఈవిషయమై జనగామ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కాగా, డీసీపీ సూచన మేరకు ఏసీపీ కె.పార్థసారథి పర్యవేక్షణలో జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్ఐ ఎం.భరత్ సిబ్బందితో కలిసి పక్కా సమాచారం మేరకు బుధవారం ఉదయం జనగామలోని బాలాజీనగర్‌లోని విజయలాడ్జ్ పైన ఉన్న ఎస్సీ హాస్టల్‌కు వెళ్లి నిందితుడు సాయికృష్ణను పట్టుకుని విచారించగా నేరం చేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. ఈసందర్భంగా నిందితుడి వద్దనుంచి పదిగ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు సాయికృష్ణను పట్టుకోవడం ప్రతిభను కనబరిచిన జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్ఐ భరత్, ఏఎఐ సల్మాన్, సిబ్బందిని సీపీ అభినందించినట్లు తెలిపారు.

**- పిల్లలు మొబైల్ వాడకంలో తల్లిదండ్రులు గమనించాలి..: ఏసీపీ పార్థసారథి**

చాలామంది తల్లిదండ్రులు పిల్లలకు వారి మొబైల్‌ను ఇస్తున్నారని, ఇలాంటి విషయంలో పిల్లలు ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడడం, ఆన్‌లైన్ గేమ్స్‌లలో కొద్దికొద్దిగా డబ్బులుపెట్టి లాభాలు వస్తున్నాయని బెట్టింగ్‌లకు పాల్పడి డబ్బులు పోగొట్టుకుంటున్నారని, ఈసందర్భంగా డబ్బులకోసం పిల్లలు బంధువుల వద్ద, స్నేహితులవద్ద డబ్బులు అప్పుగా తీసుకొని ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడి పోగొట్టుకుంటున్నారని, కొంతమంది ఆత్మహత్యకు పాల్పడే పరిస్థితులు కూడా కొనితెచ్చుకుంటున్నారని, తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వాడకంపట్ల ఎప్పటికప్పుడు తగుజాగ్రత్తలు తీసుకోవాలని, ఆన్‌లైన్‌గేమ్స్, బెట్టింగ్‌ల జోలికి పోకుండా తల్లిదండ్రులు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బెట్టింగ్‌లకు పాల్పడిన వారెవరైనా ఉంటే అటువంటి వారిపై పోలీసులకు సమాచారం అందిస్తే వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా వారు మరల ఆన్‌లైన్ గేమ్స్ బెట్టింగ్ జోలికి వెళ్లకుండా ఉంటారని సూచించారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## ధాన్యం కొనుగోళ్లపై రైతులతో ముచ్చటించిన తీన్మార్ మల్లన్న

*పాలకుర్తి, నవంబరు 20 ప్రభాతవార్త :*



మండలం లోని బమ్మెర గ్రామంలో రాష్ట్ర ప్రొహిబిషన్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రాక సందర్భంగా పోతన నివాసం ఉన్న ప్రాంతాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పర్యటించి అక్కడ ఉన్న రైతులతో ముచ్చటించారు. ధాన్యం కొనుగోళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రైతు సుడిగల కొమురయ్య మాట్లాడుతూ ధాన్యం క్వింటా రూ.2300లకు విక్రయించానని, క్వింటాల్‌కు 500 చొప్పున బోనస్‌కూడా వచ్చిందని వివరించగా రైతును రుణమాఫీ వర్తించిందా అని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. అందుకు రైతు స్పందిస్తూ రూ.1.30లోలు రుణమాఫీ పొందానని తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్రంలోనే 18వేల కోట్లురుణమాఫీ జరిగిందని ఎమ్మెల్సీ రైతులకు తెలిపారు.

## ఎస్సీ కార్పోరేషన్ ఈడీచే కుట్టుమిషన్ల శిక్షణ సర్టిఫికెట్లు పంపిణీ

*జనగామ టౌన్, నవంబరు 20 ప్రభాతవార్త :*



మహిళలకు కుట్టుమిషన్లు, శిక్షణ సర్టిఫికెట్లను రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం అందచేశారు. బుధవారం జనగామ పట్టణంలోని స్థానిక ధర్మకంచలో 13,16, 30వార్డులకు సంబంధించినటువంటి మహిళలకు గీతాచార్య ఫౌండేషన్ ద్వారా ఎస్సీ కార్పోరేషన్ సహకారంతో 60మంది మహిళలకు కుట్టుమిషన్లు, శిక్షణ సర్టిఫికెట్లను రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం అందచేశారు. ముందుగా జనగామ చౌరస్తాలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు సర్టిఫికెట్లను అందచేశారు. ఈకార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజు యాదవ్, రాష్ట్ర ఎస్సీసెల్‌జాయింట్ కన్వీనర్‌మిద్దెపాక సిద్దులు, మేడ శ్రీనివాస్, ఎస్సీసెల్‌జిల్లా అధ్యక్షులు గణిపాక మహేందర్, మల్లిగారి చంద్రకళ, 13వ వార్డు అధ్యక్షులు మిద్దెపాక స్టాలిన్, మున్నిబేగం, మారబోయిన ప్రకాష్, బేరగోని రఘు, బక్క ప్రవర్ధన్, తోగరు పృథ్వి, పిడుగు సుదర్శన్ పాల్గొన్నారు.

## జీఎంసీ ఔట్‌సోర్సింగ్ నియామకాలపై కలెక్టర్‌కు పిర్యాదు

**- మెరిట్ తక్కువైనా ఉద్యోగంకేటాయింపు**

**- న్యాయంగా ఉద్యోగాలు భర్తీచేయాలని వినతి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లా ప్రభుత్వ వైద్యకళాశాలలో నిర్వహించిన ఔట్ సోర్సింగ్ డ్రైవర్ నియామకాలపై మెరిట్‌ప్రకారం కాకుండా తక్కువ ఉన్నవారికి ఉద్యోగం కేటాయించడంపట్ల బాధితులు బుధవారం జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషాకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితులు జనగామ జిల్లా అడవికేశ్వాపూర్ గ్రామానికి చెందిన బానోతు రాంకోటి తెలిపిన వివరాల ప్రకారం... జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ వైద్యకళాశాలలో ఔట్‌సోర్సింగ్‌లో డ్రైవర్ ఉద్యోగంకోసం దరఖాస్తు చేసుకున్న తరువాత ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్‌లో వరుస క్రమంలో 3వ నంబర్ ఉండగా బుధవారం సెలెక్షన్ జాబితా పేరు మాత్రం ప్రొవిజనల్ మెరిట్ జాబితాలో 5వ నంబర్‌లో ఉన్నవారికి అదనపు సర్వీస్ పాయింటన్న చూపించి వారిని ఎంపిక చేశారని ఆరోపించారు. ప్రొవిజనల్ మెరిట్ తక్కువ ఉన్న వారిని ఎంపికచేయడంపట్ల తమకు అన్యాయం జరుగుతుందని, మెరిట్ ప్రకారం ప్రొవిజనల్ మెరిట్ జాబితాలో ముందున్నవారికి ఉద్యోగాలు భర్తీచేసి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ద్వారా తెలియచేసినట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పరామర్శ

*మరిపెడ,నవంబర్20,ప్రభాతవార్త:*

మున్సిపాలిటి కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు షేక్ హుస్సెన్ తండ్రి, కోఆప్షన్ సభ్యులు ఖైరున్ మామ ఖాసీం మేస్త్రీ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరరవినాయక్ బుధవారం ఆయన కుమారుడు హుస్సెన్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట కౌన్సిలర్ జాటోతు కౌసల్యగణేష్, తదితరులు ఉన్నారు.



## చుక్కారామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి

*పాలకుర్తి, నవంబరు 20 ప్రభాతవార్త :*

చుక్కారామయ్య 98వ జన్మదినం సందర్భంగా బుధవారం మర్యాదపూర్వకంగా చుక్కారామయ్యను మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చుక్కారామయ్య తెలంగాణకు చెందిన ప్రముఖ విద్యావేత్త, సామాజిక ఉద్యమకారుడు, మాజీ శాసనమండలి సభ్యుడు, మండలం గూడూరు గ్రామంలో జన్మించడం పాలకుర్తి ప్రజలు చేసుకున్న పుణ్యం అన్నారు. వీరు ఐఐటీ శిక్షణ కేంద్రంస్థాపించి ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి ఐఐటీ శిక్షణలో మంచి పేరు సంపాదించి ఐఐటీ రామయ్యగా గుర్తింపు తెచ్చుకున్నారని, ఈసందర్భంగా గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశ్వర్లు, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ ఉన్నారు.

## సీఐటీయు ఆధ్వర్యంలో ధర్నా

*బచ్చన్నపేట, నవంబరు 20 ప్రభాతవార్త :*

సంయుక్త కిసాన్ మోర్చ జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అఖిలభారత కమిటీల పిలుపులో భాగంగా బచ్చన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయం ముందు రైతుసంఘం వ్యవసాయ కార్మిక సంఘం సీఐటీయు ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం తహసీల్దార్ ఎన్.టి.ప్రసాద్‌రావుకు అందచేశారు. ఈసందర్భంగా సీఐటీ మండల కారనయదర్శి, వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి అన్నబోయిన రాజు, తాడెం రాములు మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చ జాయింట్ ప్లాట్‌ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ అఖిల భారత కమిటీలో పిలుపులో భాగంగా అన్ని పంటల ఉత్పత్తులకు ఖర్చుకింద యాభైశాతం, సి 2050కలిపి మద్దతు ధరలను ప్రకటించాలని




చట్టబద్ద కొనుగోలు హామీ ఇవ్వాలని, రైతులందరికి పూర్తిగా పంటరునాలను మాఫీ చేయాలన్నారు. మహిళలు, చిన్నపిల్లలు, దళితులు గిరిజనులపై జరుగుతున్న దాడులను, హత్యలను అత్యాచారాలను అరికట్టాలని, వీటన్నింటిని సత్వరమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం అందించే విధంగా న్యాయవ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో గుండా రవి, ఎం.కుమార్‌రావు, నాగరాజు, ఇంద్రసునీత, ఎల్లమ్మ, లక్ష్మీ, శోభ, ప్రేమలత, చంద్రమ్మ, గౌరమ్మ,బాలయ్య, వినోద, హరిస్వర్ణ పాల్గొన్నారు.

## చిత్రలేఖనం వ్యాసరచన పోటీల్లో బిట్స్ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త

ఆధునిక సమాజంలో పిల్లలు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని, వాటితోపాటు సృజనాత్మక రంగాలలో తమ తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించాల్సిన అవసరం ఉందని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. బాలల హక్కుల వారోత్సవాల సంధర్భంగా నవంబర్ 13న నర్సంపేటలోని సంజీవని ఆశ్రమంలో మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై చిత్రలేఖనం, బాలల హక్కులు అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బాలాజీ టెక్నో స్కూల్ మరియు అక్షర హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు అందులో పాల్గొని బహుమతులు అందుకున్న సందర్భంగా వారిని అభినందిస్తూ మాట్లాడారు. బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థిని జె. చరణ్య(9వ తరగతి) చిత్రలేఖనం రెండో బహుమతి అందుకోగా అక్షర హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని పి. తన్మయ(10వ తరగతి) చిత్రలేఖనంలో తృతీయ బహుమతిని అందుకుంది. వ్యాసరచన పోటీల్లో పి అక్షయ(10వ తరగతి) రెండవ బహుమతిని అందుకుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సృజనాత్మక నైపుణ్యాలను సాధించుకున్నారు వ్యక్తులు జీవితంలో కూడా రాణిస్తారని, ఆనందంగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి రియాజుద్దీన్, క్రాంతి కుమార్, భవానిచంద్మరియ ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో విఫలం

### -నర్సంపేట రూరల్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ

నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో విఫలం అయిందని నర్సంపేట రూరల్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. బుధవారం బిఆర్ఎస్ రూరల్ మండల ముఖ్య నాయకుల సమావేశం నర్సంపేటలో నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు కానీ, అబద్దపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుంది అని ఆయన విమర్శించారు. కేసీఆర్ పేరు తెలంగాణలో లేకుంగా చేస్తానని రేవంత్‌రెడ్డి అంటున్నాడని అలా చేయటం ఎవరి వల్ల కాదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత రైతు బంధు(రైతు భరోసా) ఇవ్వలేదన్నారు. తులం బంగారం, మహిళలకు మహాలక్ష్మి పథకం 2500 ఇవ్వలేదన్నారు. పింఛన్లు పెంచలేదన్నారు. నిరుద్యోగ బృతి, రైతు ఋణ మాఫీ పూర్తిగా చేయలేదన్నారు. కేసీఆర్ కిట్టు, డెలవరీ సహాయం ఇస్తలేరన్నారు. బతుకమ్మ చీరలు, దళిత బంధు ఇస్తాలేరన్నారు. బీసీ బంధు ఇస్తాలేరన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలు అమలు చేయనందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, కస్టర్ ఇంచార్జిలు మోతే జైపాల్ రెడ్డి, మోతే పద్మనాభరెడ్డి, కొమాళ్ల గోపాల్ రెడ్డి, మంచిక నర్సయ్య గౌడ్, కోడారి రవి, కట్ల సుదర్శన్ రెడ్డి, మోటూరి రవి, కడారి కుమరస్వామి, తాళ్లపల్లి రాంప్రసాద్, భూక్య వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## బాలల హక్కుల పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రపంచ బాలల హక్కుల పరిరక్షణ దినోత్సవం-20వ నవంబర్ సందర్భంగా బుధవారం స్థానిక స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ వారి సహకారంతో బాలబాలికలకు బాలల హక్కుల పరిరక్షణ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కొరకు సమాజంలోని ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు, వ్యాయామ ఉపాధ్యాయులు స్వామి, ఉపాధ్యాయ సిబ్బంది మరియు బాలబాలికలు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో బుధవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీర్తశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానంలో దాతలుగా పల్లెపాటి వివేక్ ప్రీతి, అద్విత్ కుమార్, శివరాం అమెరికా దేశ నివాసితులు దుగ్యాల దేవేందర్రావు రూప ప్రతిక్ అంజలి, అవ్యయ్, బేతవ అఖిల్ తల్లి రేణుక, ఎండి విశాల్ తల్లి జిన్ని జన్మదిన వేడుక జూలూరు ప్రభాకర్ రాజ్యలక్ష్మిలు ఆలయంలో అర్చకులు పూజా విధానంలో అధ్యక్షులు చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోషతో పడమట్లపై జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహాఅన్నదానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మినారాయణ పాల్గొన్నారు.



## భీమ్ సేన యూత్ ఆధ్వర్యంలో పరామర్శ

చెన్నారావుపేట, నవంబర్ 20, ప్రభాతవార్త

చెన్నారావుపేట(రాజీవ్ నగర్) గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని భీమ్ సేన యూత్ సభ్యులు పరామర్శించారు. కాలనీకి చెందిన జన్ను నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని భీమ్ సేన యూత్ సభ్యులు పరామర్శించి 50కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కేశపాక వంశీ, పసునూరి రఘు, భాస్కర్, వేణు, రోషన్, బాబారావు, ప్రసాద్ కుటుంబ సభ్యులు జన్ను కుమారస్వామి, ఎలిషా, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ప్రజలందరికి నాణ్యమైన ఉచిత విద్య అందించాలి

నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త

డిఎస్‌పి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం నర్సంపేట మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మండల ఎమ్మార్వోకి ఉచిత



విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అనే ఈ 5 డిమాండ్‌లను ప్రజలకు అందించాలని వినతిపత్రం అందజేశారు. ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి. ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య అందించాలి. సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలి ప్రతి గ్రామంలో ఆధునిక హాస్పిటల నిర్మించాలి. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరా వ్యవసాయం భూమిని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నర్సంపేట మండల అధ్యక్షులు సంగాల శివకృష్ణ, యశ్వంత్ నవీన్, క్రాంతి  తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ పిల్లల దినోత్సవం

నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పిల్లల హక్కుల కమిషన్ వారి ఆదేశానుసారంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల న్సంపేట(అటానమస్)లో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో అంతర్జాతీయ పిల్లల దినోత్సవం నిర్వహించారు. దీనిలో భాగంగా ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అధ్యక్షతన అధ్యాపకులు, విద్యార్థులు అందరూ బాలల హక్కుల సంరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకి బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు. అలాగే ఇంటెర్నెట్‌ను వ్యక్తిగత సామాజిక వికాసానికి మాత్రమే వినియోగించాలని అశ్లీలతకు దూరంగా ఉండాలని తెలిపారు. పిల్లలపై లైంగిర వేధింపులు, వ్యక్తిగత భద్రత గురించి అప్రమత్తంగా ఉండాలని కోరారు. మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత మరియు విద్యార్థుల జీవితంలో ఏలాంటి అనర్థాలు జరుగుతాయో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆంటి డ్రగ్ సెల్ కో ఆర్డినేటర్ డా. ఎం. రాంబాబు, ఎన్‌సిసి ప్రోగ్రాం ఆఫీసర్ డా. డి. సంధ్య, అధ్యాపక బృందం డాక్టర్ సత్యనారాయణ, డా. భద్రు, డాక్టర్ ఎం. సోమయ్య, డాక్టర్‌బి. సత్యనారాయణ, ఎంఎం కే రహీముద్దీన్, డా, గ్రాయత్రి, పూర్ణచందర్, రజిత, మాధవి, గ్లోరీ, భార్గవి, రాకేష్, వీరన్న, రమేష్, రాజీరు, లక్ష్మి, శ్రీనివాస్, నిజాము, కార్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# తేమ శాతం 17 ఉంటే ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

తేమ శాతం 17 ఉంటే ఎలాంటి జాప్యానికి తావులేకుండా తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, మార్కెటింగ్, సహకార, వ్యవసాయ, పిఏసీఎస్ సీఈఓలతో కొనుగోలు కేంద్రాలు రిజిస్ట్రేషన్, ట్యాబ్‌లో నమోదులు, కొనుగోలు ప్రక్రియ, కొనుగోలు కేంద్రాల్లో రిజిసర్లు నిర్వహణ, కొనుగోలు కేంద్రాలో సౌకర్యాలు, పరికరాలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ధాన్యము పూర్తిగా ఆరబెట్టిన తరువాత తేమ శాతం కచ్చితంగా ఉన్న ధాన్యం కొనుగోలులో ఆలస్యం చేయొద్దని సూచించారు.



రైతులు కల్లాల వద్దనే ఆరబెట్టి తేమ శాతం వచ్చిన తరువాత కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. విక్రయాలకు వచ్చే రైతులు పట్టాదారు పాసుబుక్కు, ఆధార్, బ్యాంక్ పాసుబుక్కు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్‌లు, మాయిచ్చర్ మీటర్లు, టార్పాలిన్లు, గన్నీలు, డిజిటల్ గ్రీన్ క్యామ్ బర్లు, కాంటాలు, హస్క్ రిమోవర్స్, ట్యాబ్ ఉండాలని తెలిపారు. అలాగే ప్రతి కొనుగోలు కేంద్రంలో 7 రకాల రిజిస్టర్లు పక్కాగా నిర్వహించాల్సి ఉందని అన్నారు. రైతులకు నీడ, మంచినీరు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సన్న, దొడ్డు రకం కేంద్రాలు వేరువేరుగా ఉండాలని కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యానికి ఎస్ అనే అక్షరంతో ఎరుపు రంగు గుర్తు పెట్టాలని, సూచించారు. నాణ్యత ఉన్న ధాన్యం కొనుగోలులో ఏదేని జాప్యం జరిగి రైతులు ఇబ్బంది పడితే కేంద్రం ఇంచార్జిలను భాద్యులను చేసి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల సంస్థ డిఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సహకార అధికారి వాల్య నాయక్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, పిఏసీఎస్ సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్లను రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

*భూపాల్ పల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త*




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్కు ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు బక్కాయలను విడుదల చేస్తామని, విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని విద్యారంగానికి 15 నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి కేవలం 7 నిధులు విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తుందన్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థులకి ఈ నెలలో సెమిస్టర్ పరీక్షలు ఉన్నప్పటికీ ప్రైవేటు డిగ్రీ కళాశాలలు నిరవధికసమ్మె చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు కష్టతరంగా మారుతుందని అన్నారు. వెంటనే ప్రభుత్వం ప్రవేట్ డిగ్రీ కళాశాలతో చర్చలు జరిపి బక్కాయలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రవీణ్ జోసెఫ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జొన్నల శివ, పోతుల పవన్, సురేష్, ప్రశాంత్, నవీన్, కార్తీక్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోటగుళ్ళ లో మెఫా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ దంపతుల ప్రత్యేక పూజలు

*భూపాలపల్లి (గణపురం)నవంబర్ 20 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీక మాస ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ సంగీత దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్ళకు వచ్చిన శ్రీనివాస్ సంగీత దంపతులను ముదిరాజ్ మహాసభ మండల నాయకుల ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా మండల నాయకులు ఆకుల సుభాష్ ముదిరాజ్ ,చాడ క్రిష్ణ స్వామి ముదిరాజ్ ,కౌటం రమేష్ ముదిరాజ్, మునిగల రమేష్,అల్లం స్వామీ, ఆకుల దామోదర్,పెండ్యాల వెంకటేష్ ,జోరు ఈశ్వర్, పిట్టల శివకృష్, తదితరులు పాల్గొన్నారు.

# కేటిపిపి సిఈ ని కలిసిన ఇంజనీర్స్ అసోసియేషన్ నూతన కమిటీ

*భూపాలపల్లి (గణపురం) నవంబర్ 20 ప్రభాతవార్త*



కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కేటిపిపి సి ఈ ప్రకాష్ ను తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నూతన కమిటీ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. 2024, 27 సంవత్సరానికి రాష్ట్ర కమిటీతోపాటు కేటీపిపి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈనెల 13న జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా రత్నాకర్ రావు ప్రధాన కార్యదర్శిగా పరిక సదానందంలోనూ ఎన్నుకున్నారు. కాదా కేటీపీపీ లో తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శిగా మాకుల సంతోష్ కోశాధికారిగా రాజ్ కుమార్ సహాయ కార్యదర్శిగా తిరుపతి గౌడ్ సివిల్ విభాగం శ్రద్ధానంద నరసయ్య భాస్కర్ శకుంతల దేవి మహిళ రిప్రజెంటేటివ్ గా శృతి సెంట్రల్ కమిటీకి కేటీపీపి నుండి పుట్ట తిరుపతి మెకానికల్ సెక్రెటరీ చీకటి నరేష్ జాయింట్ సెక్రటరీగా వంశీకృష్ణ, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా శంకరయ్య ఆడిట్ కమిటీ సభ్యులుగా శ్రీధర్ టెలికం రిప్రజెంటేటివ్ గా లింగ నాయక్ సుజిత్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి మాకుల సంతోష్ మాట్లాడుతూ ఇంజనీర్ల సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా అన్నారు.

# ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నిమ్మల విజేందర్

*ప్రభాతవార్త, రేగొండ :*



ముదిరాజ్ మహాసభ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన నిమ్మల విజేందర్ నియమితులయ్యారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీశ్వర్ ప్రసాద్ ఆదేశానుసారం భూపాల పల్లి జిల్లా అధ్యక్షులు సుభాష్, ములుగు జిల్లా అధ్యక్షులు వీర్ల వెంకన్న ల ఆధ్వర్యంలో నిమ్మల విజేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవం అయ్యారు. ముదిరాజ్ మహాసభ నాయకులు డబ్బే ట నరేష్, మల్లెబోయిన సంపత్, గంట గోపాల్, మల్లెబోయిన రాజు, బండి శ్రీను, కొంతం గణపతి, తీగల సారంగం, గంట కిషోర్, కుక్కల విష్ణు, గుండ్ల శంకర్, రావుల రవి, రుద్రబోయిన కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

# బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

*మహాదేవపూర్(కాటారం), నవంబర్20, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు అన్నమనేని అరుణ, గోరికంటి కృష్ణారావులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని మంథని మాజీ ఎంఎల్ఏ పుట్ట మధూకర్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పలిమెల మండల కేంద్రానికి చెందిన జనగామ చిన్న సమ్మయ్య, జనగామ రమేష్, సర్వాయిపేట గ్రామానికి చెందిన కుమ్మరి అరవింద్‌లు ఇటీవల మరణించగా వారి చిత్ర పటాలకు పూలువేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుల ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారివెంట బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మంథని డివిజన్ అధ్యక్షురాలు కేదారి గీత, బిఆర్ఎస్ పార్టీ మహాదేవపూర్, పలిమెల మండలాల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, జవ్వాజి తిరుపతితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పుట్ట మధూకర్

*కాటారం, నవంబర్20, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గల భారత్ పంక్షన్ హాల్‌లో కాటారం గ్రామానికి చెందిన కొండపర్తి సమ్మయ్య చారి కనిష్ట పుత్రుడు, బిఆర్ఎస్ నాయకులు కొండపర్తి రమేష్ సోదరుడు కొండపర్తి శ్రావణ్ కుమార్–మౌనిక వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎంఎల్ఏ పుట్ట మధూకర్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదింపజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జి జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్, బిఆర్ఎస్ నాయకులు నరివెద్ది శ్రీనివాస్, తైనేని సతీష్, జాడి శ్రీశైలంతో పాటు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు

*ప్రభాతవార్త, రేగొండ :*



కేంద్రమంత్రి నిమున్ బెన్ జయంతి బాయ్ బాంబునియాను బిజెపి జిల్లా అధ్యక్షులు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రానికి వివిధ కార్య క్రమాల్లో పాల్గొనేందుకు బుధ వారం వినియోగదారుల వ్యవహారాల, ఆహారం ప్రజా కంపెనీ మంత్రిత్వ శాఖ కేంద్రమంత్రి నీ మూ న్ బెన్ జయంతి బాయ్ బాంబునియా ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శాలువాతో సన్మానం చేశారు. ఆయన వెంట నాయకులు బట్టు రవి, దొంగల రాజేందర్, గాలిఫ్, సామల మధుసూదన్ రెడ్డి, మాచినేని రవీందర్, నవీన్, పూర్ణ చందర్, పెండాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్ టౌన్,నవంబర్20,ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని 29వ వార్డులో 10లక్షల జనరల్ ఫండ్ నుండి ఎం.ఎల్ పార్టీ కార్యాలయం నుండి దర్శనం రామకృష్ణ ఇంటి వరకు రూ.5లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులను శంకుస్తాపన చేశారు. అదేవిధంగా నిరుడు వెంకటేశ్వర్లు ఇంటి నుండి బస్టాండ్ రోడ్ వరకు రూ.5లక్షలతో సిసిరోడ్, డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ



సందర్భంగా సిపిఎం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య ఎమ్మెల్యే సీడిఎఫ్ నిధుల నుండి 20లక్షలతో 29వ వార్డు అభివృద్ధికి కేటాయించాలని ఎమ్మెల్యేను కోరగా కేటాయిస్తామని తెలిపినట్లు తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటిలోని అన్ని వార్డులలో డ్రైనేజీ నిర్మాణం పనులకు సిఎంను కోరానని వారు ఒప్పుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా ఒఆర్ఆర్ అవుటర్ రింగ్ రోడ్ నిర్మాణంకు డిపిఆర్ చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు, విజయలక్ష్మి, నూనె శ్రీనివాస్, సునిత, శిరీష, చిన్న, నిమ్మల శ్రీనివాస్, ఖలీల్, వెంకన్న, రవి, వీరస్వామి, శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలి

**-డియంహెచ్‌వో మురళీధర్**

*మహబూబాబాద్,నవంబర్20,ప్రభాతవార్త:*



ప్రాథమిక వైద్యకేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.మురళీధర్ అన్నారు. బుధవారం మండలంలోని మల్యాల పరిధిలోని అమనగల్ ఆయుష్మాన్ సబ్‌సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లోనే జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 102వాహనాన్ని వినియోగించుకోవాలన్నారు. వ్యాది నిరోధక టీకాలు పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు వారందరికి 100శాతం పూర్తి అయ్యేలా చూడాలన్నారు. గర్భిణీ స్త్రీల నమోదు 12వారాల్లో నమోదు చేయాలని, రెండు వారాల మించి దగ్గు ఉన్నచో తెమడ పరీక్ష చేయించాలని వ్యాది నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల వరకు మందులు వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

## గిరిజనుల నేస్తం కాంగ్రెస్ హస్తం

**-లగుచర్ల ఘటనపై బిఆర్ఎస్ భూటకపు ధర్నా**

**-జాతీయ బిసి సంక్షేమశాఖ రాష్ట్ర కార్యదర్శి రామరాజు**



*మహబూబాబాద్ టౌన్,నవంబర్20,ప్రభాతవార్త:*

గిరిజనుల నేస్తం కాంగ్రెస్ హస్తం అని జాతీయ బిసి సంక్షేమశాఖ రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట వాయన మాట్లాడుతూ లగుచర్ల ఘటనపై బిఆర్ఎస్ నాయకులు భూటకపు ధర్నాలకు దిగారని మండిపడ్డారు. అదికారం కోల్పోయిన బిఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా అవాస్తవాలతో ప్రజలను రెచ్చగొట్టి ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమానికి పాల్పడ్డారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆధరణను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి, కోలా సత్యం, గుంజె హన్మంతు, మోతిలాల్‌నాయక్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు అండగా ప్రగతిసేవా సమితి

*మరిపెడ,నవంబర్20,ప్రభాతవార్త:*



పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేది ప్రగతి సేవా సమితి అని ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ అన్నారు. బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో ప్రగతి సేవాసమితి మండల కార్యాలయంలో మహిళలకు, రైతులకు పొదుపు సంఘాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1995లో 30మంది మహిళా సభ్యులతో పొదుపు సంఘాలుగా ఏర్పడి అంచెలంచెలుగా ఎదిగి కోఆపరేటివ్ సొసైటిలతో సంఘం బలపడిందని అన్నారు. సొసైటి లీడర్లు, సభ్యుల సహకారంతో ఎనిమిది బ్యాంకుల నుండి కోట్లాది రూపాయల రుణం అందించడం జరిగిందన్నారు. దీంతో పేద మధ్యతరగతికి చెందిన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి సాదించడానికి ప్రగతి సేవా సమితి సేవలు ఎంతగానో దొహదపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఐనాల పరుశురాములు, వెంకనన, వంశీ, సువార్త, జిన్న లచ్చయ్య, వీరభద్రం, బందు పరుశురాములు, మహేశ్వరి, కుమారస్వామి, సునిత, వెంకన్న, చైతన్య, రాధ, జ్యోతి, కరుణాకర్, గోపి, రమేష్, విజయ్, సుమలత, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బస్తి దవాఖానాను తనిఖీ చేసిన వడ్డెబోయిన శ్రీనివాస్

*మహబూబాబాద్ అగ్రిక్చలర్,నవంబర్20,ప్రభాతవార్త:*

మున్సిపాలిటి పరిధిలో సిగ్నల్‌కాలనీ బస్తీదవాఖాన, యుపిఎస్‌సిని బుధవారం సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉంటే తెమడ పరీక్ష చేయాలని క్షయ వ్యాది నిర్ధారణ అయితే ఆరు నెలల పాటు మందులు వాడేలా అవగాహన కల్పించాలన్నారు. బలవంతమైన ఆహారం తీసుకోవాలన్నారు. అట్టి మందులను ప్రభుత్వం ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. మందులు వాడే సమయంలో సైడ్ ఎఫెక్ట్స్ వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్మద, ల్యాబ్ టెక్నీషియన్ రాజేందర్, ఫార్మసిస్ట్ సృజన, స్టాఫ్ నర్సులు భవాని, విజయ, సువర్ణ, శారధ, హేమలత, అనిత తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**-అధనపు కలెక్టర్ లేనిన్‌వత్సవ్‌టోప్పో**

*మహబూబాబాద్,నవంబర్20,ప్రభాతవార్త:*



గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టోప్పో అన్నారు. బుధవారం 57వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకకు హాజరై మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణతో లక్ష్యంతో గ్రంథపఠనం చేస్తే అమితమైన విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చన్నారు. సగటు మనిషి కొనుగోలు చేయలేని విలువైన గ్రంథాలు గ్రంథాలయంలో లభిస్తాయన్నారు. నేటి యువత పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. పోటీ పరీక్షలకు సంసిద్దులు కావాలంటే తప్పనిసరిగా రోజు గ్రంథాలయాలకు రావాలన్నారు. గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి షీల్డ్, ప్రశంస పత్రాన్ని ప్రధానం చేశారు. అనంతరం రిటైర్డ్ గ్రంథ పాలకులు గంధ్రకోటి లక్ష్మణ్, గూడ నరేందర్, పొచారపు ఉప్పలయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టివి రామనర్సయ్య, లైబ్రేరియన్ జి.విజేందర్, సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, భూలక్ష్మి, భాస్కర్, శంకర్, అభిషేక్, నరేష్, శ్రీకాంత్, ఉపేందర్, జానకి, సూరజ్, హిమబిందు, ప్రభాకర్, వినయ్, పుస్తక ప్రియులు పాల్గొన్నారు.

## ముసి పరివాహాక ప్రాంతంలో బిజెపి బస రాజకీయ లబ్ధి కోసమే

*మహబూబాబాద్,నవంబర్20,ప్రభాతవార్త:*



తెలంగాణ ముసినది పరివాహాక ప్రాంతంలో బిజెపి పార్టీ బస చేయడం వారి రాజకీయ లబ్ధికోసమే అని ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బిజెపి నేతలు చేపడుతున్న రాత్రి బస కేవలం ఆ పార్టీ లబ్ధికోసమే అన్నారు. ఆ ప్రాంత ప్రజలు గమనించాలన్నారు. నిజంగా బిజెపి పార్టీకి చిత్తశుద్ధి ఉంటే ఆ ప్రాంత ప్రజల అభివృద్ధికి తొడ్పడాలన్నారు. రాష్ట్ర బిజెపి నాయకులు కేంద్రం నుండి నిధులు తెచ్చి మూసి ప్రాంత ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జినక స్వామి, పులి శ్రీను, రాధ, సుధారాణి, దేవి, ఉపేందర్, విరేందర్, వీరన్న, జ్యోతి, శ్రీదేవి, వెంకటమ్మ, నాగరాజు, విశ్వనాధం, శిరీష, యాదగిరి పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై నుండి పడి మహిళ మృతి

*మహబూబాబాద్,నవంబర్20,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ద్విచక్రవాహనం పైనుండి పడి మహిళ మృతిచెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితె వరంగల్ జిల్లా ఐనోలు మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన మంద సంధ్య(35) భర్త మల్లిఖార్జున్ ద్విచక్ర వాహనంపై అమనగల్‌లోని బందువుల ఇంటికి వస్తున్న క్రమంలో మండలంలోని బోరింగ్‌తండా వద్ద బైక్ పైనుండి సంధ్య జారి పడడంతో అక్కడికక్కడే మరణించింది. ఆమెకు కుమారుడు, కూతురు ఉన్నారు. భర్త పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ వెంకన్న తెలిపారు.

## సారవంతమైన నేలను తయారు చేసుకోవాలి

నెల్లికుదురు(దంతాలపల్లి),నవంబర్ 20, ప్రభాతవార్త



రైతులు వరిపంటను కోసిన తరువాత వరికొయ్యలు కాల్చడం ద్వార సారవంతమైన నేల నిస్సారం అవుతున్నందున రైతుల వరికొయ్యలను కాల్చకుండా చూసుకోవాలని మండలంలోని రేపోణి గ్రామంలో రైతులకు ఎంఏఓ వాహిణి అవగాహాణ కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతులు వరికొయ్యలు ఎరువుగా మారడానికి భూమిలో 1భస్తా సూఫర్ వేయడం వలన మురిగిపోయి సారవంతమైన ఎరువుగా తయారౌతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ దీక్షిత్‌కుమార్, రైతులు సాదులింగారెడ్డి,మెంచు యాకన్న,ఏళ్ళ వెంకన్న,దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సిరీలోనే ఎండిపోతున్న మొక్కలు

### మొక్కల సంరక్షణపై నిర్లక్ష్యం

చిన్నగూడూరు,నవంబర్20,ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొక్కల సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పర్యావరణాన్ని సంరక్షించాలని చూస్తుంటే గ్రామాల్లోని అధికారుల తీరు మాత్రం అందుకు భిన్నంగా ఉంది. మండలంలోని మంగోలిగూడెం గ్రామపంచాయతీ నర్సరీలో మొక్కలకు నీరుపోయకపోవడంతో నర్సరీల్లోనే ఎండిపోయాయి. సదరు అధికారి పర్యవేక్షణ లేకపోవడంతోనే మొక్కలు ఎండిపోయాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు నర్సరీల్లోని మొక్కలపై దృష్టి పెట్టి మొక్కల సంరక్షణకు కృషిచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చిన్నగూడూరు,నవంబర్20,ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ చోరవతో మంజూరైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుదగాని నగేష్, బత్తెం రమేష్, నిరంజన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రభాతవార్త,నర్సింహులపేట,

రాయపర్తిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జరిగిన చోరీ నేపథ్యంలో మండల బ్యాంకు అధికారులు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని నర్సింహులపేట ఎస్సై సురేష్ సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకును ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల పనితీరు,రికార్డులు, స్ట్రాంగ్ రూము,పరిసరాల భద్రత తీరుపై పలు సూచనలు,సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ విజయరాజు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎంపీ పరామర్శ

ఇనుగుర్తి నవంబర్ 20 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ఒరుగంటి సూరయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యురాలు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూల మాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులను ఓదార్చారు వారి వెంట మహబూబ్ పాషా,భారాస నాయకులు దికొండ వెంకన్న,బొబ్బిలి మహేందర్ రెడ్డి, జాటోత్ హరిచంద్, మామిడి శోభన్,గండు నాగన్న,మంగ్య నాయక్,మలిశెట్టి రవి,గుండ్రపల్లి దేవేందర్,వేముల శ్రీనివాస్,రాజన్న,మనోజ్,కృష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన తోటి డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇనుగుర్తి నవంబర్ 20 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన తోటి డ్రైవర్ ఒరుగంటి సూరయ్య గుండెపోటుతో మరణించడంతో లక్ష్మీనరసింహ కార్ యూనియన్ సభ్యులు ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబానికి అండగా ఉంటామని 15000 రూపాయలు ఆర్థిక సహాయం మృతుని భార్య భారతమ్మకు బుధవారం అందజేశారు యూనియన్ ఉపాధ్యక్షుడు శోభన్,కోశాధికారి మహమ్మద్ రహీం, యూనియన్ సభ్యులు బండి సంతు,చంద్ర శీను,గంజి రమేష్ రెడ్డి,హరిచంద్,గడ్డం శ్రీకాంత్,కొనకటి నాగరాజు,పవన్, చింటూ,కార్తీక్, నబి, రాము,అశోక్,ప్రవీణ్,మంచాల అశోక్, రంజిత్,హరికృష్ణ,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రుని కలిసిన బిజెపి నాయకులు

భూపాలపల్లి (గణపురం) నవంబర్ 20 ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లాకు వివిధ కార్యక్రమాల నిమిత్తం విచ్చేసిన కేంద్ర వినియోగదారుల వ్యవహారాల, ఆహారం ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిము బెన్ జయంతి బాయ్ బ్నాబానీయా ను గణపురం మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానం చేశారు. కాకతీయుల చారిత్రాత్మక కట్టడం గణపేశ్వరాలయం కోటగుళ్ల చిత్రపటాన్ని ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునుతుల నిషిదర్ రెడ్డి,బీజేవైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బిజెపి దళిత మూర్ఛ రాష్ట్ర కన్వీనర్ దుప్పటి భద్రయ్య , బీజేవైఎం మండల నాయకులు చెలుమల్ల ప్రవీణ్ పటేల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# తొర్రూరు వార్త

## స్వయం ఉపాధిలో రాణించాలి

నర్సింహులపేట,నవంబర్ 20, ప్రభాతవార్త



యువత స్వశక్తితో స్వయం ఉపాధిలో రాణించాలని ఎస్సై సురేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో యువజనులు బుట్టూ, ఇర్ఫాన్‌లు ఏర్పాటు చేసుకున్న ఖాసీం హైద్రాబాద్ బిర్యాని హబ్‌ను ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో ముస్లీం మతపెద్ద మౌలాన,ఎండి జహుర్,కాంగ్రేస్ నాయకులు ఎండి ఖాసీం,మున్వర్,బత్తుల రమేష్ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు

నర్సింహులపేట,నవంబర్ 20, ప్రభాతవార్త



రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విఫ్ డా.రామచందర్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని వంతడుపల, ముంగిమడుగు గ్రామాల్లో వరిద్యానం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు దళారులను ఆశ్రయించొద్దని, రైతులు పండించి వరిదాన్యంను ప్రభుత్వ మద్దతు ధరతోపాటు బోనస్ డబ్బులను చెల్లించి,రైతులకు ఆర్థికంగా చేయూతనందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, ఎంఏఓ వినయ్ కుమార్,విద్యుత్ ఏఈ పాండు,కాంగ్రేస్ ఎర్టీ మండల అద్యక్షులు జినుకల రమేష్,జిల్లా నాయకులు లింగారెడ్డి,బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు చంద్రశేఖర్, సతీష్, యాకన్న, మదు, లింగన్న, నాగేశ్వర్, అంజి, నరేష్,శ్రీను,వెలుగు సిబ్బంది,మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బాలల పరిరక్షణ అందరి బాద్యత

నర్సింహులపేట,నవంబర్ 20, ప్రభాతవార్త

బాలల హక్కులను కాపాడుకోవాల్సిన బాద్యత అందరిపై ఉందని తహశీల్దార్ నాగరాజు అన్నారు.మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా అంగన్‌వాడీ సూఫర్‌వైజర్ షకీరాబేగం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించిగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తహశీల్దార్ హాజరై మాట్లాడిన అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ యాకయ్య, ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి,అంగన్‌వాడీ టీచర్లు శ్రావణి,విమల,సుహాసిని తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

*గూడూరు, నవరబర్ 20, ప్రభాతవార్త*

మండలంలోని పలు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ భుధవారం సందర్శించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, రైతులకు కలెక్టర్ ఈ సందర్భంగా పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. మండలంలోని గూడూరు, అయోధ్యాపురం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి అక్కడ పాటిస్తున్న ప్రామాణికాలను పరిశీలించారు. కేంద్రాల వద్ద నిర్వహిస్తున్న రిజిష్టర్లను తనిఖీ చేసారు. తేమ శాతాన్ని గుర్తించే యంత్రాలను ఉపయోగించే తీరును కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శనాలను అనుసరించే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఓపిఎమ్మెఎస్ ఆన్‌లైన్ విధానం ద్వారా రైతుల వివరాలను నమోదు చేసి ధాన్యం కొనుగోలుకు సంభంధించిన డబ్బులు విడుదలయ్యేలా చూడాలని కోరారు. ఖరీదు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే కొనుగోలు కేంద్రాల నుండి గిడ్డంగులకు తరలించాలని, రవాణా సమయంలో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. కేంద్రాల నిర్వాహకులు, భాధ్యులు ఎలాంటి నిర్లక్ష్యాన్ని ప్రదరి ్శంచరాదన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్వేత, ఎఓ అబ్దుల్‌మాలిక్, ఎపిఎం రవీందర్, సిసిలు పాల్గొన్నారు. అనంతరం కేసముద్రం మండలానికి తరలివెళ్లిన కలెక్టర్ ఆ మండలంలోని ఉప్పరపల్లి, కోరుకొండపల్లి క్రాస్‌రోడ్డు, కేసముద్రం, కలవల గ్రామాలలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.



# ధాన్యం ధరతో పాటే బోనస్ చెల్లించాలి

*గూడూరు, నవంబర్ 20, ప్రభాతవార్త*

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ఖరీదు చేసిన ధాన్యానికి దాని ధరతో పాటే ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను కూడా కలిపి రైతులకు చెల్లించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ డిమాండ్ చేసారు. బిజెపి బృందం ఆధ్వర్యంలో మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ సన్న రకాలకు మద్తతు ధర కేంద్రమే ప్రకటించిందని, మద్దతు ధర క్వింటాకు రూ.2320లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌ను కూడా కలిపి ఒకేసారి రైతు ఖాతాలలో జమచేయాలని డిమాండ్ చేసారు. రైతులు పండించిన అన్ని రకాల ధాన్యానికి ప్రభుత్వం బోనస్ చెల్లించాలన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ఖరీదు చేస్తున్న ప్రతి ధాన్యం గింజకు కూడా కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తున్నదని, రైతులకు ఆదాయం రెట్టింపు కావడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. రైతులను మోసం చేయడంలో అటు కెసిఆర్, ఇటు రేవంత్‌రెడ్డి ఇద్దరు ఇద్దరేనని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల సందర్శనలో బిజెపి మండల అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్, నాయకులు చెల్పూరి శ్రీశైలం, రాసమల్ల వెంకన్న, పడాల నాగరాజు, బత్తుల లక్ష్మణ్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి మాజీ ఎంపి పరామర్శ

*గూడూరు, నవంబర్ 20, ప్రభాతవార్త*

మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్‌పార్టీ నాయకుడు బాదావత్ సోము తల్లి అయిలమ్మ ఇటీవల మృతి చెందగా సోముతో పాటు ఆయన కుటుంబ సభ్యులను మానుకోట మాజీ ఎంపి, బిఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అయిలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఆరె వీరన్న, జలగం సంపత్‌రావు, నూకల సురేందర్, కటార్‌సింగ్, రహీంపాషా, నర్సింహ పాల్గొన్నారు.



# కార్తీక వనభోజనాల పోస్టర్ ఆవిష్కరణ

*నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త*

వరంగల్, హన్మకొండ జిల్లాల గోపా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 24న ఖిలా వరంగల్‌లోని మధ్య కోటలో జరిగే కార్తీక వనభోజనాల పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ గౌడ్, ధనసరి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్వర్ గౌడ్, వరంగల్, హన్మకొండ జిల్లాల శాసనసభ్యులు హాజరవుతున్నారని గోపా అసోసియేషన్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్ తెలిపారు. గౌడ బాంధవులు అధిక సంఖ్యలో హాజరై కార్తీక వనభోజనాల కార్యక్రమం విజయవంతం చేయాలని సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అద్యక్షుడు సోల్తీ సారయ్య గౌడ్, వరంగల్ గోపా కోశాధికారి, మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

## -సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య

*నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త*

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం అని సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. బుధవారం సిపిఎం నర్సంపేట మండల మూడవ మహాసభ మహేశ్వరం గ్రామంలో మండల కమిటీ సభ్యులు మలహాల్ రావు, బుర్రి ఆంజనేయులు, కత్తి కట్టయ్య, ఎస్కే అన్వర్ అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య మతాలుగా విడగొట్టి విద్వేషాలు రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తుందని అన్నారు. మోడి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వలన ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి దేశంఓ ఆకలి చావులు పెరిగిపోయాయి అని అన్నారు. దేశంలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తు వారిపై దేశ వ్యతిరేకులుగా ముద్రవేశి జైల్లో పెడుతూ దేశంలో అప్రటిత ఎమర్జెన్సీ అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్య సమ్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, మండల నాయకులు బి మలహాల్రావు, కె శ్రీనివాస్ రెడ్డి, కె కట్టయ్య, రాజులపాటి సూరయ్య పాల్గొన్నారు.







# ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలను తనిఖీ చేసిన జేడీఎ విజయనిర్మ లగంగారం

*నవంబర్20ప్రభాతవార్త*

మండల కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ నిర్మల బుధవారం, గంగారాం కోమాట్లాగూడెం, పెద్దయెల్లపురంలో ఆగ్రోస్, ఒడిసిఎంఎస్ రైతు సేవ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, స్టాక్ బుక్, లు రిజిస్టర్లు, పరిశీలించారు ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ, విత్తన డీలర్లు నియమాలు పాటిస్తూ స్టాక్ బోర్డులు, లైసెన్సులు ప్రదర్శించాలని, రైతు కొనుగోలు చేసిన వెంటనే రశీదు ఇవ్వాలన్నారు అనంతరం పెద్దయెల్లపురంలో మిరప, పొద్దుతిరుగుడు పంటలను పరిశీలించి వారికి తగు సూచనలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఏవో రాంబాబు, ఏఈవో లు కిషోర్, ధరనిష్, సింధు, విత్తన డీలర్లు పాల్గొన్నారు



# బో జెరువులో కొనుగోలు కేంద్రం ప్రారంభం

*చెన్నారావుపేట, నవంబర్ 20, ప్రభాతవార్త*

మండలంలోని బో జెరువు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. అమీనాబాద్ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ అధ్యక్షులు మురహరి రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని దీని ఈ ప్రాంత రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలన్నారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా ధాన్యం కాంటాలు సక్రమంగా జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ మొగిలి వెంకటరెడ్డి, ముసుగు ఐలయ్య, గడల స్వరూపా మల్లయ్య, బోజరు మాజీ ఉప సర్పంచ్, డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, సీఈవో పులి రమేష్, అశోక్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం నిరంతర మార్గదర్శకత్వంలో పని చేస్తోంది

## మిల్లెట్స్‌తో చేసిన స్వీట్స్ ఎంతో అద్భుతం

### కేంద్ర వినియోగదారులు, ఆహారం, ప్రజా పంపిణీ, మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిమూబెన్ జయంతి బాయ్ బంబానియా

### చెల్పూర్ లో మిల్లెట్ యూనిట్ పరిశ్రమను పరిశీలిన

**భూపాలపల్లి (గణపురం) , ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం నిరంతర మార్గదర్శకత్వంలో పని చేస్తోందని కేంద్ర వినియోగదారులు, ఆహారం, ప్రజా పంపిణీ. మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిమూబెన్ జయంతి బాయ్ బంబానియా అన్నారు. బుధవారం గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో మిల్లెట్ యూనిట్ పరిశ్రమ ను జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలు మిల్లెట్స్ తో తయారు చేసిన మల్టీ గ్రేన్ జావ, రాగి లడ్డు రుచి చూసి చాలా బావుందని తెలుగులో అభినందించారు. హాఈ సందర్భంగా వైద్య, డిఆర్డీఏ, మత్స్య, వ్యవసాయ, ఉద్యాన, సంక్షేమ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్రమోది దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, దేశం అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుకుంటోందని తెలిపారు. గత 10 సంవత్సరాలలో ప్రతి రంగం మిషన్ మోడ్‌లో అభివృద్ధిలో ఉందని పేర్కొన్నారు. దేశంలోని ఏ మూలా కూడా అభివృద్ధికి నోచుకోకుండా ఉండకూడదని కేంద్ర ప్రభుత్వం నిరంతర మార్గదర్శకత్వంలో పని చేస్తోందని పేర్కొన్నారు. నేడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, మన దేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ యొక్క అభివృద్ధి ప్రయోజనాలను ప్రతి భారతీయుడు పొందేలా చూస్తున్నారని తెలిపారు. దేశంలో అత్యంత వెనుక బడిన అభివృద్ధి చెందని 112 జిల్లాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా నీతి ఆయోగ్ యాస్పి రేషనల్ జిల్లాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2018లో ఆకాంక్షాత్మక జిల్లా కార్యక్రమం ప్రారంభించబడిందని అన్నారు. ఆకాంక్ష జిల్లా కార్యక్రమం కేవలం ప్రభుత్వ పథకం మాత్రమే కాదని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను మన సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అందించాలనే లక్ష్యంతో ముందు కు వెళ్తున్నామని తెలిపారు. అందుకే ఆకాంక్ష జిల్లాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఈ జిల్లాల్లోని ప్రతి వ్యక్తికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రభుత్వం మీ ఇంటి వద్దే ఉందని పేర్కొన్నారు. ఈ రోజు నేను ప్రధాన మంత్రి సూచనల మేరకు మిమ్మల్ని కలవడానికి ఇక్కడికి వచ్చానని, ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, మీ అందరి సహకారంతో భూపాలపల్లి జిల్లా అభివృద్ధికి మరింత ఊతం ఇచ్చేందుకు వచ్చానని. పేర్కొన్నారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ అనే నినాదంతో అందరు అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్న ప్రాసన చేసి ఆశీర్వదించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ యాస్పిరేషన్ లక్ష్యాలు సాధనలో ముందంజలో ఉన్నందుకు ప్రత్యేక నిధులు 10. కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నుండి తయారు చేసిన మిల్లెట్ ఆహార పదార్థాలు అంగన్ వాడి కేంద్రాల్లోకి చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు పోషకాహారం అందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. యాస్పి రేషనల్ పారా మీటర్లు క్షేత్ర స్థాయిలో పరిశీలనకు జిల్లాకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలల్లో అదనపు కార్యదర్శి ఖుష్బూ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ. మంగిలాల్, సిపిఓ బాబూరావు, డిఆర్డీఓ అవినాష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఉద్యాన అధికారి సంజీవ రావు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, సంక్షేమ అధికారి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఐలాపూర్ కు రోడ్డు, పలు సమస్యలు పరిష్కరిస్తాం...

## సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించండి...

### ఐటిడిఏ. పిఒ చిత్ర మిశ్రా.





**ఏటూరునాగారం రూరల్, నవంబర్ 20 (ప్రభాతవార్త):**
ప్రభుత్వం గ్రామ సమస్యలను పట్టించుకోవడం లేదని సమగ్ర కుటుంబ సర్వే నిలిపివేసిన ఐలపూర్ గ్రామస్తులు. ఐలాపూర్ గ్రామ సమస్యల పై స్పందించిన ప్రభుత్వం. కన్నాయిగూడెం మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామమైన ఐలాపూర్ గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఐలాపూర్ గ్రామానికి రోడ్డు సౌకర్యం కరెంటు సౌకర్యం పలు రకాల ప్రభుత్వ పథకాలు అమలు కావడం లేదని ఐలాపూర్ గ్రామస్తులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను నిలిపివేయడం జరిగింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క స్పందించి ఐలాపూర్ గ్రామంలోని సమస్యలు పై ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా కన్నాయిగూడెం మండల అధికారులను ఐలాపూర్ గ్రామంలోని సమస్యలను తెలుసుకోవడానికి ఐలాపూర్ గ్రామానికి పంపారు. ఐలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ పెద్దలు ఐలాపూర్ గ్రామానికి తప్పకుండా రోడ్డు సౌకర్యం విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేశారు. స్పందించిన పిఓ చిత్ర మిశ్రా తప్పకుండా ప్రస్తుతం గ్రావెల్ రోడ్డును నిర్మిస్తామని, కేంద్ర ప్రభుత్వం ద్వారా అటవీ శాఖ అనుమతులు రాగానే తారు రోడ్డును ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే మొదలైంది.

**సమ్మక్క సారక్క లను దర్శించుకున్న ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా.**
మండల అధికారులు ఐలాపూర్ గ్రామంలో సమ్మక్క సారలమ్మ గద్దలను పిఓ చిత్ర మిశ్రా కన్నాయి గూడెం మండల అధికారులు దర్శించుకున్నారు. అనంతరం ఐలాపూర్ లో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలో సమస్యలను ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన పిఓ జాతరలో సమస్యలను నీరు విద్యుత్ మరుగుదొడ్లు ఇతర సమస్యలను పరిష్కరిస్తామని సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటనారాయణ, ఎంపీడీవో వనిత, తహసీల్దారు వీరస్వామి, ఈ ఈ వీరభద్రం, ఆర్ అండ్ బి ఈ రఘురాం, ఫారెస్ట్ రేంజ్ అధికారి నార్త్ అబ్దుల్ రహీం, ఎంపీ ఓ సాజిదా బేగం, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ,సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ,ఇరిగేషన్ డి ఈ శరత్, పేసా జిల్లా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు పోడెం బాబు, గ్రామ మాజీ సర్పంచ్ మల్లెల లక్ష్మయ్య, ఆలం నాగేష్, సురేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుభద్రతపై జిల్లాస్థాయి సమావేశం

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జనగామ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపట్ల ఏర్పాటుచేసిన రోడ్డు భద్రత జిల్లాస్థాయి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది అత్యంత ప్రాధాన్యమైందన్నారు. హన్మకొండ నుంచి జనగామ జిల్లాలోకు ప్రవేశించడానికి తీసుకునే టర్నింగ్ పాయింటన అలాగే జనగామ నుంచి హైదరాబాద్‌కి వెళ్లడానికి టర్నింగ్ తిరిగే ప్రదేశంలో స్పీడ్ బ్రేకర్స్ పెట్టాలన్నారు. రఘునాథపల్లి ఫ్లై ఓవర్ వద్ద జరుగుతున్న ప్రమాదాలను నివారించాలన్నారు. రహదారులపై అవసరమైన చోట వాహన వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఉన్న ఎన్‌హెచ్ రహదారి పొడవునా సైన్ బోర్డులను లైటింగ్ పెట్టాలన్నారు. ముఖ్యంగా బస్‌స్టాఫ్‌లు ఉన్న ప్రదేశంలో వాహనదారులకు సులువుగా అర్థం అయ్యేలా సైన్‌బోర్డులు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాలు, పాదచారులు రోడ్డుదాటే దగ్గర జీబ్రా క్రాసింగ్, లైటింగ్, రోడ్డు రిఫ్లెక్టింగ్ లైట్లు పెట్టాలన్నారు. అలాగే వాహనాలు నడిపే వారు ఖచ్చితంగా సీటుబెల్టు, హెల్మెట్ ధరించడం బాధ్యతగా భావించాలన్నారు. మద్యం తాగి వాహనం నడిపినా, మైనర్లు, వాహనాలు నడపినా చట్టరిత్యా నేరమన్నారు. 18ఏళ్లు దాటిన వారంతా లైసెన్స్‌లు తీసుకోవాలన్నారు. రోడ్డుభద్రత చర్యల్లో భాగంగా జిల్లాలోని రహదారులు, అంతర్గత దారులకు అవసరమైన ప్రాంతాల్లో మరమ్మతులు చేయాలని, రోడ్డు భవనాల శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. గత రివ్యూ తరువాత అధికారులు తగు ఏర్పాట్లు చేయడం వల్ల ప్రమాదాలు చాలా దగ్గాయన్నారు. మున్ముందు మరిన్ని జాగ్రత్తచర్యలు చేపడితే ప్రమాదాలను మరింత నివారించవచ్చునన్నారు. సమావేశంలో జనగామ ఏసీపీ కె.పార్థసారథి, ఎస్ఈ ఆర్ అండ్ బి పి.సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టీజీఎన్‌పీడీసీఎల్ డీఈ లక్ష్మీనారాయణరెడ్డి, డీఎం ఆర్‌టీసీ స్వాతి, శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పోతన నివాసప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధిచేస్తాం

## రాష్ట్ర పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**పాలకుర్తి, నవంబరు 20 ప్రభాతవార్త :**
పోతన మాత్యుల నివాసప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధిచేస్తామని రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పాలకుర్తి మండలంలోని బమ్మెర గ్రామాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, పర్యాటకశాఖ చైర్మన్ రమేష్‌రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డిలతో కలిసి మంత్రి కృష్ణారావు పోతన నివాస స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ముందుగా మంత్రికి పూలబొకేతోస్వాగతం పలికి సన్మానించారు. అనంతరం పోతన మాత్యుల నివాస ప్రాంతంలో చేపట్టిన పోతన సమాధి, వినియోగించిన బావి, ఆడిటోరియం, ఫుడ్‌కోర్టు వంటి పలు అభివృద్ధి పనులను సందర్శించి పరిశీలించారు. ఫుడ్‌కోర్టులో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పోతన నివాసప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుస్తామన్నారు. 2017-18సంవత్సరంలో పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండలం పాలకుర్తిలో కాకతీయ ట్రస్టు ఆధ్వర్యంలో పాలకుర్తి సోమనాథుని దేవాలయం, వల్మిడి సీతారామచంద్రస్వామి దేవాలయంతోపాటు బొమ్మెర గ్రామంలో పోతన నివాస ప్రాంతాన్ని టూరిజం ప్రాంతంగా చేపట్టడం జరిగిందన్నారు. వీటితోపాటు పుట్టుపుర్వోత్తరాలు తెలిపే విధంగా పోతన నివాస ప్రాంతంలో అక్షరాభ్యాసం హాలు సరస్వతి దేవి విగ్రహం, పోతన మాత్యుని విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు. పోతన బావి పక్కనే చెక్‌డ్యాం నిర్మాణం కూడా చేపడుతామన్నారు. ఈ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని, విద్యుద్దీకరణ చేపడుతామని తెలిపారు. పర్యాటకులకు సౌకర్యాలను అందుబాటులో తెచ్చేందుకు హరిత హోటల్ నిర్మాణం కొరకు కృషి చేస్తామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి తనవంతు పూర్తిసహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలోకాకతీయ ట్రస్టుకు చెందిన పాపారవు, పాండురంగారావు, విద్యుత్ శాఖ ఎస్ఈ వేణుమాధవ్, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీనివాసరావు, రోడ్లు భవనాల శాఖ డీఈ రాజేందర్, జిల్లాపంచాయతీ అధికారి స్వరూప, జిల్లాయువజన క్రీడల అధికారి వెంకటరెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్నవారికి సఖి తోడ్పాటు

చెన్నారావుపేట, నవంబర్ 20, (ప్రభాతవార్త)

ఆపదలో ఉన్న వారికి సఖి కేంద్రాలు ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తాయని ఆ కేంద్రం వర్కర్లు తిరుమల స్వప్నలు అన్నారు. మండలంలోని అమీనాబాద్, చెన్నారావుపేట సంఘాల మహిళా సభ్యులతో అంగన్వాడీ సెంటర్, ప్రాథమిక హెల్త్ సెంటర్ నందు సఖీ సెంటర్ వరంగల్ వారు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సఖి సెంటర్ కేంద్రం వర్కర్లు మాట్లాడుతూ సఖి సెంటర్ ద్వారా మహిళలకు పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడుపుతున్నాయన్నారు. తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యవసర సమయాల్లో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 181, 1098, 14567 వంటి విటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీ, వివోఏలు, మహిళ సంఘ సభ్యులు, అంగన్వాడీ టీచర్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## -డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్

చెన్నారావుపేట, నవంబర్ 20, (ప్రభాతవార్త)

చంటి పిల్లల ఆరోగ్యంతో పాటు గర్భిణీ స్త్రీలు బాలింతలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించి బలవర్ధకమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రకాష్ అన్నారు. బుధవారం వైద్యాధికారి సరోజనతో కలిసి ప్రథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గురిజాల, కొనాపురం ఉప కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు చిన్న పిల్లలకు సకాలంలో టీకాలు ఇప్పించి వ్యాధుల నుండి రక్షించాలని అన్నారు. చలి కాలంలో చిన్నపిల్లలకు న్యుమోనియా లాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉదయం సాయంత్రం చలికాలంలో పిల్లలకు వేడి వేడి ఆహార పదార్థాలు, కాచి వడపోసిన త్రాగునీరు ఇవ్వాలని అన్నారు. ప్రస్తుతం చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు కొబ్బరి నూనె రాసుకోవాలని సూచించారు. చర్మాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలని అన్నారు. అనంతరం పీహెచ్సిలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, హెచ్ఈఓ విద్యాసాగర్ రెడ్డి, విసిసిఎం రవీందర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎంఆర్పిఎస్ నాయకులు హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

దుగ్గొండి, నవంబర్ 20, (ప్రభాతవార్త)

ఎంఆర్పిఎస్ నాయకులు హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం సైనికుడిలా ఉద్యమించాలని మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దళితరత్న కల్లెపల్లి ప్రణయ్దీప్మాదిగ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఎంఆర్పిఎస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకు డిసెంబర్ 21న లక్ష మందితో హైదరాబాద్లో ధ్రిగ్గుందం ఉందన్నారు. మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఎస్సీలను ఎ బి సి డిలుగా వర్గీకరించాలని సామాజిక ఉద్యమే సమాన పంపిణీ దిశగా జరుగుతున్న ఉద్యమ సుప్రీం కోర్టు వర్గీకరణ సబబే అని రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆదేశాలను వెంటనే అమలు చేయాలని అన్నారు.

**ఎంఆర్పిఎస్ మండల కమిటి ఎన్నిక....**

ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడిగా మామునూరి శ్రీధర్ మాదిగను కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా జన్ను అశోక్మాదిగ, గంగారపు రవిమాదిగ, ఉపాధ్యక్షులుగా కల్లెపెల్లి సదానందం మాదిగ, హన్మకొండ బాబుమాదిగ, తాళ్లపల్లి రవిమాదిగ, సామల సుధాకర్ మాదిగ, తాళ్లపల్లి రవి, కల్లెపల్లి రవి, సదానందం, ప్రచార కార్యదర్శిగా బాబు, రాజేంద్రలను ఎన్నుకున్నారు. ఎంఆర్పిఎస్ దుగ్గొండి గ్రామ కమిటి గౌరవ అధ్యక్షులుగా కొలగాని రవిమాదిగ, గ్రామ అధ్యక్షులుగా పర్లపల్లి యుగేంధరమాదిగ, కార్యదర్శిగా పులి రాజ్కుమార్ మాదిగలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పర్లపల్లి బాబు, ఎంఆర్పిఎస్ నాయకులు దామెర సుధాకర్, మల్లయ్య, రాకేష్, రవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# పశు సంపదను పెంపొందించుకోవాలి

దుగ్గొండి, నవంబర్ 20, (ప్రభాతవార్త)

రైతులు పశు సంపదను పెంపొందించుకోవాలని పశువైద్యాధికారి బాలాజీ అన్నారు. మండలంలోని రేకంపల్లి గ్రామంలో బుధవారం పశుగణాభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాదుల చికిత్స శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడదూడలు పుట్టె లింగ నిర్ధారణ చేసిన సెమెన్ అందుబాటులో ఉంది. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం 105 పశువులకు పరీక్షలు చేశారు. 38 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. గర్భకోశవ్యాదులు, కృత్రిమ నిర్ధారణ చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణి చేశారు. అనంతరం రైతులకు పలు వ్యాదులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి సోమ శేఖర్, గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండి.జహంగీర్, వీఎ పావని, గోపాలమిత్రులు ప్రసాద్, సత్యనారాయణ, ఎండి.అక్బర్, మధుకర్, రైతులు పాల్గొన్నారు.



# నేడు చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్

నెక్కొండ, నవంబర్ 20, (ప్రభాతవార్త)

విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచిని పెంచేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పోటీలు నేడు నెక్కొండలో నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్లు జెవివి జిల్లా ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్కుమార్, పాక శ్రీనివాస్ తెలిపారు. నెక్కొండ మండల కేంద్రంలోని గౌతమీ విద్యా కేతన్ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు జరుగుతున్నాయన్నారు. పాఠశాల స్థాయిలో విజేతలుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులతో కూడిన బృందం ఈ మండల స్థాయి పోటీల్లో పాల్గొనుటకు అర్హులని తెలిపారు. ఉదయం 10 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని మండల విద్యాధికారి రత్నమాల మండల నోడల్ అధికారి రవికుమార్, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంరారావులు, ఈ కార్య క్రమానికి గౌరవ అతిథులుగా హాజరవుతున్నారన్నారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంపిక చేసిన విద్యార్థులతో పాటుగా గైడ్ టీచర్లని సైన్స్ సంబురాలకు పంపించాలని కోరారు.



# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సాంటిరెడ్డి రంజిత్రెడ్డి

నెక్కొండ, నవంబర్ 20, (ప్రభాతవార్త)

విగ్నేశ్వర మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో దీక్షకుంటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు సొంటిరెడ్డి



రంజిత్రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, గుంటుపల్లి ప్రభాకర్రావు, దీక్షకుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు కుమాస్వామి, నాయకులు పులి నవీన్, రాంబాబు, కిరణ్, రాజ్కుమార్, కర్ణాకర్, ఏపీఎం మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ**

రేగొండ నవంబర్ 20, (ప్రభాతవార్త)

: ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రేగొండ, గోరి కొత్తపల్లి మండలాలలోని చిన్న కోడె పాక, విజ్జయ పల్లి, రాజక్క పల్లి, నిజాంపల్లి, కొత్తపల్లి గోరి, సుల్తాన్పూర్, వెంకటేశ్వర్ల పల్లి, జగ్గయ్య పేట, రేగొండ, రంగయ్యపల్లి, రేపాక, రేపాక పల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ లో ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. గోరుకొత్తపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం శంకుస్థాపన చేశారు. గోరి కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 18 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు .. 18లక్షల విలువ గల చెక్కులను పంపించేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేట్ ఏ రకం క్వింటల్ వరి ధాన్యానికి రూపాలు 2320, సాధారణ రకానికి 2300 ఇస్తున్నట్లు తెలిపారు. క్వింటా సన్నధాన్యానికి అదనంగా 500 బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ నిలుస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు 500 కే గ్యాస్ సిలిండర్లు, మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. నీ యొక్క వర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ఛాయాశక్తుల కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, పిఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ సంపత్ రావు, జిల్లా నాయకులు పున్నం రవి, కడారి కుమార్, నాంపాని రాంబాబు రాంబాబు, శ్రీరామ్ రాజు, లక్కర్స్ మల్లయ్య, ముదుతనపల్లి శంకరయ్య, మాచర్ల పోషాలు, వంగ మల్లేష్, గుల్ల తిరుపతి, సుమన్, కానుగుల తిరుపతి, పత్తి తిరుపతి, ఆసాల కిషన్ రావు, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, గంటే మహిపాల్, జంపాల మమత, కోలేపాక సాంబయ్య, మాటిక సంతోష్, పాత పెల్లి సంతోష్, పొనుగంటి వీరబ్రహ్మం, పట్టెమ్ శంకర్, సుదరబోయిన ఓం ప్రకాష్, జోరు సుదర్శన్, ఆవుల మహేందర్, ఈర్ల శ్యామ్, వైనాల ప్రభాకర్, కనకం రమేష్, జూపాక మొగిలి, బట్టు శ్రీనివాస్, ఏనుగు రవీందర్ , మేకల భిక్షపతి, రాకేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# నిరూపయోగంగా క్రీడా ప్రాంగణాలు

**- బోర్డులకే పరిమితమైన క్రీడా ప్రాంగణం**

**- కనిపించని క్రీడా సామాగ్రి**

**- మందుబాబులకు అడ్డాగా**

*బచ్చన్నపేట, నవంబరు 20 ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహిస్తూ యువత తాము ఎంచుకున్న క్రీడల్లో శిక్షణ పొందడానికి గత ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహిస్తూ యువత తాము ఎంచుకున్న క్రీడల్లో శిక్షణ పొందడానికి గత ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిలోని క్రీడా నైపుణ్యాలు వెలికి తీయాలని ప్రభుత్వ లక్ష్యం ఉన్నతంగా ఉన్నా క్షేత్రస్థాయిలో అధికారులు, నాటి ప్రజాప్రతినిదుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని అప్పటి సీఎం కేసీఆర్ కంకణం కట్టుకున్నారు. ప్రతీ క్రీడా ప్రాంగణం సుమారు ఎకర స్థలం విస్తీర్ణం తగ్గకుండా ఉండాలని అధికారులకు ఆదేశాలు ఇస్తే ప్రతీ రెవెన్యూ అధికారి సంబంధిత గ్రామ పంచాయతీకి స్థలాన్ని అప్పగించారు. విద్యార్థులను యువకులు వ్యాయామంతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటారని భావించారు. కానీ అప్పటి అధికారులు అందుకు భిన్నంగా పనులు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ప్రచారం జరిగింది. ఇందులో కొన్ని క్రీడా ప్రాంగణాలు మాత్రమే పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. కానీ 80శాతం ప్రాంగణాలు అందుబాటులోకి రాకుండా పోయాయని అధికారులే చెబుతున్నారు.

**- కనిపించని క్రీడా సామాగ్రి..:**


ఏ ప్రాంగణంలో క్రీడా సామాగ్రి కనిపించకపోవడం గమనార్హం. గ్రామీణక్రీడా ప్రాంగణంలో ముందు ఓ ఆర్చి ఏర్పాటు, అందులో ఖోఖో, వాలీబాల్, లాంగ్‌జంప్ చేసేందుకు సామాగ్రిలు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా యువత వ్యాయామం చేసేందుకు బార్ డబుల్స్, క్రీడా ప్రాంగణం చుట్టు నాటే మొక్కలను రెండు సంవత్సరాల పాటు సంరక్షించేందుకు ఓ వాచ్‌మెన్‌ను నియమిస్తామని చెప్పారు కానీ ఆ ప్రభుత్వంలో చెప్పిన ఏ ఒక్క అంశం అందుబాటులో లేకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రతీ క్రీడా ప్రాంగణానికి రూ.2.50లక్షల నుంచి రూ.5లక్షల వరకు ఖర్చుపెట్టినట్లు అధికారులే వివరిస్తున్నారు. ఇన్ని నిధులు వెచ్చించినా క్రీడా ప్రాంగణాలను అందుబాటులోకి తేవడంలో అధికారులు విఫలమయ్యారని చెప్పకతప్పదు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో క్రీడాప్రాంగణాలు అందుబాటులోకి వచ్చేటట్టు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**- మందుబాబులకు అడ్డాగా..:**

మండలంలోని 26 గ్రామపంచాయతీలలో క్రీడా ప్రాంగణాలున్నాయి. మంలంలో ఓ గ్రామంలోని ఓ వెంచర్‌లో ఉన్న క్రీడాప్రాంగణం మందుబాబులకు అడ్డాగా మారింది. కొన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాన్ని చేరుకోవాలంటే కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి ఉంటుంది. సరైన సౌకర్యాలు లేకపోవడం, గ్రామశివార్లలో దూరంగా క్రీడా ప్రాంగణాలు ఉండడంతో యువత అక్కడికి వెళ్లి ఆటలు ఆడేందుకు ఆసక్తిని చూపడం లేదు. మరికొన్ని గ్రామాల్లో ఆటలు ఆడేందుకు స్థలం తక్కువగా ఉండడంతో యువత తమకు అనుకూలంగా ఉన్న ప్రాంతంలో ఆటలు ఆడుతున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి క్రీడాకారులను ప్రోత్సహించాలని పలువురు కోరుతున్నారు.

**-క్రీడా ప్రాంగణాలను ఉపయోగించేలా చూడాలి..:**

గ్రామాలలోని క్రీడా ప్రాంగణాలు ఉపయోగపడేలా చూడాలని సామాజిక కార్యకర్త ఇంజ మనోహర్ అన్నారు. గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు మందుబాబులకు అడ్డాలుగా మారాయని అన్నారు. అధికారులు క్రీడా ప్రాంగణాలను ఉపయోగంలోకి తీసుకొని గ్రామీణ క్రీడాకారులకు అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.














## మంత్రి సీతక్కను కలిసిన ట్రైబల్ జర్నలిస్టులు.

**ఇల్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరిన గిరిజన పాత్రికేయులు.**

**అక్రిడేషన్ కమిటీలో ట్రైబల్ జర్నలిస్టులకు అవకాశాలు కల్పించాలని మంత్రికి వినతి...**

**వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి అందజేసిన**

**ములుగు జిల్లా ట్రైబల్ జర్నలిస్టులు**

*ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,*

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ములుగు జిల్లా ట్రైబల్ జర్నలిస్టులు మంత్రి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.. ఇటీవల ములుగు జిల్లాలో నూతనంగా ఏర్పడిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) ములుగు జిల్లా నూతన కమిటీ ఆధ్వర్యంలో కలసి సమస్యలను వివరించారు.. ఈ సందర్భంగా ములుగు జిల్లా ట్రైబల్ జర్నలిస్టులు వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల్లో ట్రైబల్ జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని, అక్రిడేషన్ కమిటీ లోను ట్రైబల్ ప్రబావిత జిల్లాలలో ట్రైబల్ జర్నలిస్టులకు అవకాశాలు కల్పించాలని కోరారు.. అర్హులైన ప్రతి ట్రైబల్ జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.. ట్రైబల్ జర్నలిస్టులు మంత్రి దృష్టికి తీసుకెళ్లిన సమస్యలను మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.. ట్రైబల్ జర్నలిస్టులకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని మంత్రి సీతక్క చెప్పినట్లు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ట్రైబల్ జర్నలిస్టులు పాల్గొన్నారు..



## ఇష్టారాజ్యంగా మట్టి త్రవ్వకాలు

**మనకెందుకులే అన్నట్లుగా అధికారులు**

*నిడమనూర్ నవంబర్ 20 ప్రభాతవార్త*

న్డిడమనూరు మండలంలో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అక్రమార్కులు సహజ వనరులను దోచుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. నియంత్రించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. జెసిబి యంత్రాల యజమానులు కొందరు మట్టి వ్యాపారులుగా మారి ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో యదేచ్చగా తవ్వకాలు చేస్తూ ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా తరలిస్తూ కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమార్కులు రేయింబవళ్ళు మట్టిని తరలిస్తున్న సంబంధిత అధికారులు మనకెందుకులే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరైనా అధికారుల దృష్టికి తీసుకెళ్తే అధికారులు రావ డంతో తరలింపులు నిలిపివేస్తూ తిరిగి కొనసాగిస్తున్నారని... నియంత్రించాల్సిన అధికారులు రాజకీయ నాయకుల ప్రభావంతో చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్రమ మట్టి దందాలను నియంత్రించి సహజ వనరులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.